RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 25 సంచిక : 151 ఆదివారం, నవంబర్ 22, 2026 , పేజీలు - 12 వెల : 2/-

విదేశాల్లో ఏఐ కేంద్రాలు నిర్మిస్తే

జరిమానాలు

● అమెరికా సంస్థలకు ట్రంప్ హెచ్చరిక.. ● స్వదేశంలోనే డేటా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశం


2లో

కాళోజీ కళాక్షేత్రం సాంస్కృతిక వైభవానికి వేదిక కావాలి

ప్రభుత్వ కార్యాలయాల తరలింపునకు సీఎం అడ్డుకట్ట..

కళా, సాహిత్య కార్యక్రమాల నిర్వహణకే వినియోగించాలని ఆదేశం


2లో

ఏఐ గుర్తింపు సాఫ్ట్‌వేర్‌నే ఆధారంగా శిక్షించొద్దు

తప్పుడు ఫలితాలతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకూడదు.. సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలి: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్


2లో



తెలంగాణకు రూ.4 వేల కోట్ల సఫ్రాన్ పెట్టుబడులు!

ఫ్రాన్స్ విమాన ఇంజిన్ల తయారీ సంస్థతో భట్టి విక్రమార్క చర్చలు..

డిసెంబరులో ఒప్పందంపై ఆశలు

హైదరాబాద్,నవంబర్ 21 : తెలంగాణలో విమానయాన, రక్షణ రంగాల తయారీ పరిశ్రమలను మరింత విస్తరించేందుకు ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాన్ ఏకంగా రూ.4 వేల కోట్ల పెట్టుబడులు పెట్టే అవకాశముంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సంస్థ ప్రతినిధులతో చర్చలు జరుపుతోంది. ఫ్రాన్స్

మిగతా2లో...



ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- విద్యార్థులకు ప్రధాని మోదీ పిలుపు..
- ఐఐటీ ఖరగ్‌పూర్ వజ్రోత్సవాల్లో ప్రసంగం

ఖరగ్‌పూర్,నవంబర్ 21 : జీవితంలో కొత్త శిఖరాలను అధిరోహించాలంటే ముందుగా మనకు మనమే విధించుకున్న పరిమితులను అధిగమించాలని, ఆశయాలు, ఆకాంక్షలను మరింత విస్తరించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఐఐటీగా గుర్తింపు పొందిన ఐఐటీ ఖరగ్‌పూర్ 75 ఏళ్ల ప్రస్థానాన్ని

మిగతా2లో...

డీపీఆర్‌లో డయాఫ్రమ్ వాల్..

క్షేత్రస్థాయిలో సీకెంట్ పైల్స్

ఇదే కాళేశ్వరం వైఫల్యానికి ప్రధాన కారణం

నిర్మాణ పద్ధతిని మార్చి ప్రజాధనాన్ని గోదావరిలో కలిపారు

ఎన్‌డీఎస్‌ఏ సూచనలు, నిపుణుల నివేదికల ఆధారంగానే మరమ్మతులు చేపడుతున్నాం

ఆట పెర్‌ఫెక్ట్‌గా ఆడుతున్నాం- మళ్లీ గోల కొడతాం

మీడియా చిట్‌చాట్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, లోపభూయిష్టమైన డిజైన్లు, నిర్మాణంలో పాటించని సాంకేతిక ప్రమాణాలే ప్రధాన కారణమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన పునాది భద్రత విషయంలో శాస్త్రీయ ప్రమాణాలను పక్కనపెట్టి, డీపీఆర్‌లో పేర్కొన్న నిర్మాణ విధానానికి భిన్నంగా సీకెంట్ పైల్ విధానాన్ని ఎందుకు ఎంచుకున్నారో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం నాడు తనను కలిసిన కొంతమంది మీడియా మిత్రులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ డీపీఆర్‌లో డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని ప్రతిపాదించి, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో సీకెంట్ పైల్ కట్‌ఆఫ్ విధానాన్ని అనుసరించడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. ఇంతటి భారీ ప్రాజెక్టులో నిర్మాణ పద్ధతులను మార్చే ముందు సమగ్ర భూగర్భ పరిశోధనలు, సాంకేతిక అధ్యయనాలు, నిపుణుల అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉండగా, అప్పటి ప్రభుత్వం వాటిని ఏ మేరకు పాటించిందో ప్రజలకు వివరించాలన్నారు. డయాఫ్రమ్ వాల్, సీకెంట్ పైల్ రెండూ భూగర్భంలో నీటి ప్రవాహాన్ని

మిగతా2లో...

రాష్ట్రంలో కాంగ్రెస్

పనైపోయింది

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం..

ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సిద్ధం కావాలి

తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక.. హరీశ్‌రావు వ్యాఖ్యలు



హైదరాబాద్,నవంబర్ 21 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ప్రవీణ్, శ్రీనాథ్ తదితరులకు హరీశ్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పాలనపై పలు విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలితో హైదరాబాద్ నగర ప్రతిష్ఠ దెబ్బతింటోందని హరీశ్‌రావు ఆరోపించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన హైదరాబాద్ నగర అభివృద్ధి, మౌలిక వసతుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జరుగుతున్న పార్టీ చేరికలు బీఆర్ఎస్ పట్ల నాయకులు, కార్యకర్తల్లో

మిగతా2లో...

ఏసీబీ వలలో

విద్యుత్ శాఖ సీబ్ ఇంజినీర్

హైదరాబాద్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన టీజీఎన్‌పీడీసీఎల్ సబ్ ఇంజినీర్.
గాంధీనగర్ సెక్షన్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న జి. సంతోష్ ఆనంద్ అరెస్ట్.
ఫిర్యాదుదారుడి నుంచి రూ.30 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ ట్రాప్.
తొలుత రూ.50 వేలు డిమాండ్ చేసిన అధికారి.అనంతరం రూ.35 వేలకు తగ్గించి చివరకు రూ.30 వేలకు ఒప్పందం.
విద్యుత్ చోరీ ఆరోపణలపై తదుపరి చర్యలు తీసుకోకుండా ఉండేందుకు లంచం డిమాండ్.
ఫిర్యాదుదారుడి ఇంటి వద్ద లంచం స్వీకరిస్తుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.
లంచం సొమ్మును లెక్కించి ప్యాంటు ఎడమ జేబులో పెట్టుకున్న అధికారి.
నిందితుడి జేబు నుంచి రూ.30 వేల కలుషిత నోట్ల స్వాధీనం.
నిందితుడిని అరెస్ట్ చేసి ఏసీబీ ప్రత్యేక కోర్టులో



హాజరుపరచనున్న అధికారులు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్: 1064

హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

మత్తు పదార్థాల తయారీకి మూతపడిన కంపెనీలు అడ్డాలు..

ఇళ్ల మేడలపై గంజాయి సాగు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 21 : హైదరాబాద్‌లో డ్రగ్స్ చలామణి విచ్చలవిడిగా పెరుగుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలోని కొన్ని మూతపడిన కంపెనీలను మత్తు పదార్థాల తయారీకి అడ్డాలుగా ఉపయోగిస్తున్నారని, ఇళ్ల మేడలపైనా గంజాయి మొక్కలు పెంచుతున్నారని పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన 'సిటీ కన్వెన్షన్ ఆన్ డ్రగ్ ఫ్రీ ఇండియా' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.భారతదేశానికి యువతే అతిపెద్ద ఆస్తి అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలవడం దేశ భవిష్యత్తుకు

మిగతా2లో...

గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

వివరాలు 2లో

హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ఐటీ కారిడార్ల వరకు యువతను మత్తు పదార్థాలు ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు.డ్రగ్స్ నియంత్రణ కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక సంస్థలు, యువత, ఐటీ నిపుణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ప్రభావం చూపగల వ్యక్తులు యువతలో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా యువతకు మార్గనిర్దేశం చేయాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాన్ని 2029 నాటికి డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. 'నషా ముక్త్ భారత్' ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, యువత పాల్గొన్నారు. నవంబర్ 25 నుంచి 27 వరకు అంబర్‌పేట నుంచి జూబ్లీహిల్స్ వరకు మూడు రోజుల పాదయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

కాళోజీ కళాక్షేత్రం సాంస్కృతిక వైభవానికి వేదిక కావాలి

హైదరాబాద్,నవంబర్ 21 : ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలకు అనుగుణంగా నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని కళా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కళాక్షేత్రంలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారనే వార్తలపై స్పందించిన ఆయన, ఎలాంటి ప్రభుత్వ కార్యాలయాలను అక్కడికి తరలించవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ను ఆదేశించారు.తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాలకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచేలా ఈ కళాక్షేత్రాన్ని వినియోగించాలని సీఎం సూచిం చారు. కవులు, రచయితలు, కళాకారులు తమ ప్రతిభ ను ప్రదర్శించేందుకు ఇది ప్రధాన వేదికగా నిలవాలని పేర్కొన్నారు. కళాక్షేత్రంలో నిర్వహించాల్సిన కార్యక్ర మాలపై కాళోజీ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి కార్యా చరణ రూపొందించాలని కలెక్టర్‌కు సూచించారు. కాళోజీ సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు పరిచ యం చేసేలా సాహిత్య సమ్మేళనాలు, కవిసమ్మేళనాలు, కళా ప్రదర్శనలు, సాంస్కృతిక వేడుకలు నిర్వహించేం దుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాకవి కాళోజీ పేరుతో నిర్మించిన ఈ కళాక్షేత్రం తె లంగాణ కళా, సాహిత్య రంగాల అభివృద్ధికి కేంద్రంగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.

తెలంగాణకు రూ.4 వేల కోట్ల సఫ్రాన్ పెట్టుబడులు!

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పారిస్ సమీపంలోని ఎవ్రీ-కోర్బోయిల్‌లో ఉన్న సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ తయారీ కేంద్రాన్ని సందర్శించి సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమ య్యారు.తెలంగాణలో ఇప్పటికే కొనసాగుతున్న సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించడం, కొత్త తయారీ కేంద్రాల ఏర్పాటుపై ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు ఉన్నాయని భట్టి విక్రమార్క సంస్థ ప్రతినిధులకు వివరించారు. తెలంగాణలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు.**హైదరాబాద్‌లో ఇప్పటికే కార్యకలాపాలు**సఫ్రాన్ సంస్థకు హైదరాబా ద్‌లో ఇప్పటికే గణనీయమైన ఉనికి ఉంది. లీప్ విమా న ఇంజిన్లకు అవసరమైన కీలక విడిభాగాల తయారీ కేంద్రంతో పాటు సఫ్రాన్ ఎలక్ట్రికల్ అండ్ పవర్ పరిశ్రమ, విమాన ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతులు, పునరుద్ధరణ సేవల కేంద్రం ఇక్కడ పనిచేస్తున్నాయి. ఈ కార్యకలాపాలను మరింత విస్తరించడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ విమానయాన పరిశ్రమల తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.**డిసెంబరులో ఒప్పందం పై ఆశలు**ప్రతిపాదిత రూ.4 వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి డిసెంబరులో నిర్వహించను న్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'లో అవగాహన ఒప్పందం కుదిరే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు భావిస్తు న్నాయి. ఈ సదస్సుకు సఫ్రాన్ సంస్థ ప్రతినిధుల బృందాన్ని ఆహ్వానించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ అధికారులు సంస్థతో తదుపరి చర్చలు జరిపి పెట్టుబడి ప్రతిపాదనను ఖరారు చేయనున్నారు. ఈ పెట్టుబడి కార్యరూపం దాలిస్తే రాష్ట్రంలో విమానయాన విడిభాగాల తయారీ రంగానికి మరింత ఊతం లభించడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

రాష్ట్రంలో కాంగ్రెస్ పనైపోయింది

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న ఆసక్తిని తెలియజేస్తున్నాయని అన్నారు.రాష్ట్రంలో తాగునీటి సమస్యపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోజుకు 80 వేల వాటర్ ట్యాంకర్లను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మరోవైపు తెలంగాణ రైజింగ్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతన లేదని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చాయి? ఎంతమందికి ఉపాధి లభించింది? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుపై పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, అర్హులైన పేదలకు పింఛన్లు అందించడం వంటి అంశాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వి. శ్రీనివాస్‌గౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

12 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం.. రూ.3,723 కోట్లతో అభివృద్ధి పనులు

అమరావతి,నవంబర్ 21 : 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు వేగవంతం చేసింది. పుష్కరాలకు 10 నుంచి 12 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న నేపథ్యంలో, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు.పుష్కరాల ఏర్పాట్ల కోసం 22 ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో రూ.3,723.69 కోట్లతో 4,862 పనులను ప్రతిపాదించారు. వీటిలో రూ.2,051.70 కోట్ల విలువైన 2,260 పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించాయి. పనులన్నీ 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని సీఎం గడువు విధించారు.**440 ఘాట్లలో సౌకర్యాలు** గోదావరి తీరంలోని 440 ఘాట్లను అభివృద్ధి చేసి, భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లు కల్పించనున్నారు. రూ.300 కోట్లతో 78 రహదారుల పనులు చేపట్టి 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.**రవాణా, వైద్య సేవలకు ప్రాధాన్యం** భక్తుల రాకపోకల కోసం 4 వేల ప్రత్యేక బస్సులు, 649 గ్రీన్ బస్సులు నడపాలని ప్రణాళిక రూపొందించారు. 1,560 ప్రత్యేక రైళ్ల ఏర్పాట్లపైనా దృష్టి సారించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో అదనంగా 100 పడకలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఘాట్ల వద్ద వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.**135 భాషల్లో ఏఐ సేవలు** దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు 135 భాషల్లో పనిచేసే ఏఐ చాట్‌బాట్‌ను ఏర్పాటు చేయనున్నారు. డిజిటల్ తెరలు, వర్చువల్ రియాలిటీ సదుపాయాలతో పాటు రద్దీని పర్యవేక్షించేందుకు కమాండ్ కంట్రోల్ వ్యవస్థను వినియోగించనున్నారు.గోదావరి నది కలుషితం కాకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పారిశు ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. నదీ హారతి, సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శన, యోగా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పుష్కరాల నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు.



విదేశాల్లో ఏఐ కేంద్రాలు నిర్మిస్తే జరిమానాలు

వాషింగ్టన్,నవంబర్ 21

విదేశాల్లో కృత్రిమ మేధ (ఏఐ) డేటా కేంద్రాలను ఏర్పాటు చేసే అమెరికా సాంకేతిక సంస్థలపై భారీ జరిమానాలు, పన్నులు విధిస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అమెరికా కంపెనీలు తమ పెట్టుబడులను ఇతర దేశాలకు తరలించకుండా, స్వదేశంలోనే డేటా కేంద్రాలను నిర్మించాలని స్పష్టం చేశారు.విదేశాల్లో ఏర్పాటు చేసే డేటా కేంద్రాల ద్వారా కీలక సాంకేతిక పరిజ్ఞానం ఇతర దేశాల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సెమీకండక్టర్ చిప్స్ తయారీ వంటి రంగాల్లో అమెరికా అనుసరించిన విధా నాల వల్ల నష్టపోయామని పేర్కొన్నారు. గూగుల్, మెటా వంటి దిగ్గజ సంస్థలు అమెరికాలోనే పెట్టు బడులు పెట్టాలని సూచించారు.అయితే, ఏఐ డేటా కేంద్రాల ఏర్పాటుతో విద్యుత్ వినియోగం పెరిగి, ప్రజలపై అదనపు భారం పడుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్య ంలో ట్రంప్ తాజా హెచ్చరికలు అంతర్జాతీయ సాంకేతిక రంగంలో చర్చనీయాంశంగా మారాయి.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

పురస్కరించుకుని నిర్వహించిన ప్లాటినం జూబ్లీ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సంస్థ 75 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా ప్రత్యేక స్మారక నాణేన్ని ఆవిష్కరించారు.మన ఆలోచనలు, కలలు, ఆశయాలు, ప్రతిభకు మనమే హద్దులు విధించుకుంటూ ఉంటామని మోదీ పేర్కొన్నారు. కొన్ని నమ్మకాలు, భయాల కారణంగా ఉన్న అవకాశాలను కూడా అందిపుచ్చుకోలేక ప్రయత్నాలను మధ్యలోనే వదిలేస్తామని అన్నారు. అయితే స్వయంగా ఏర్పరచుకున్న ఈ పరిమితులను ఛేదించినప్పుడే మనలోని పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయగలమని, కొత్త అవకాశాలకు మార్గం సుగమం అవుతుందని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను చిన్నవిగా నిర్దేశించుకోకుండా, ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని సూచించారు.దేశానికి తొలి ప్రాధాన్యత ఇచ్చే ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకుంటే అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని ప్రధాని అన్నారు. తన పాలనలోనూ గతంలో అసాధ్యమని భావించిన అనేక లక్ష్యాలను సాధించామని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశ నిర్మాణంలో ఐఐటీ ఖరగ్‌పూర్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్య సాధనలో ఈ విద్యాసంస్థ మరింత కీలకంగా నిలవాలని ఆకాంక్షించారు.ప్రపంచ బ్యాంకు నివేదికను ప్రస్తావిస్తూ గత 1213 ఏళ్లలో దేశంలో దాదాపు 50 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో ఐఐటీ ఖరగ్‌పూర్ తనవంతు పాత్ర పోషించాలని అన్నారు.

డీపీఆర్‌లో డయాఫ్రమ్ వాల్..

నియంత్రించడానికి, పునాదుల భద్రతకు ఉపయోగించే ఇంజినీరింగ్ నిర్మాణ విధానాలే. అయితే వాటి నిర్మాణ పద్ధతుల్లో గణనీయమైన తేడా ఉందని మంత్రి తెలిపారు. కానీ మేడిగడ్డ విషయంలో సీకెంట్ పైల్స్ నిర్మాణంలో నాణ్యతా నియంత్రణ, పునాది భద్రతకు సంబంధించిన లోపాలు వెలుగులోకి వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఏ బ్యారేజ్ నిర్మాణం కూడా ఈనాటి వరకు సీకెంట్ పైల్ పద్ధతిలో నిర్మించలేదని స్పష్టం చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీఫ్ఫూ) నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడానికి ప్రణాళిక, డిజైన్, నిర్మాణ నాణ్యత, నిర్వహణలోని లోపాలు సమిష్టిగా కారణమయ్యాయని మంత్రి వివరించారు. బ్యారేజీ పునాది కింద ఉన్న ఇసుక తరలిపోవడం, పునాదికి తగినంత బేరింగ్ సామర్థ్యం లేకపోవడం, అప్‌స్ట్రీమ్ సీకెంట్ పైల్స్‌పై బ్యారేజీ భారం ప్రభావం చూపడం వంటి అంశాలను ఎన్‌డీఎస్‌ఏ గుర్తించిందని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో ఒకే తరహా డిజైన్, నిర్మాణ విధానాలు అనుసరించారని మంత్రి తెలిపారు. మేడిగడ్డలో ఎదురైన సమస్యలు మిగతా రెండు బ్యారేజీలకూ తలెత్తే ప్రమాదం ఉందని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించిందన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి బదులుగా సీకెంట్ పైల్ విధానాన్ని ఎంచుకోవడానికి ఉన్న సాంకేతిక ప్రాతిపదిక ఏమిటి? ఈ మార్పులకు ఎవరు అనుమతించారు? నిపుణుల కమిటీలు ఏం సూచించాయి? నిర్మాణ సంస్థలకు ఈ ప్రత్యేక విధానంలో ఎంతటి అనుభవం ఉంది? నాణ్యతా ప్రమాణాలను ఎవరు పర్యవేక్షించారు? అనే ప్రశ్నలకు అప్పటి పాలకులు సమాధానం చెప్పాలన్నారు.

ఆట పెర్‌ఫెక్ట్‌గా ఆడుతున్నాం– మళ్లీ గోల్ కొడతాం

కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లోకి ఎలా వెళ్లాలో, ఎన్నికల ఆట ఎలా ఆడాలో మాకు బాగా తెలుసునని చెప్పారు.ఎన్నికల ఆటను పర్‌ఫెక్ట్‌గా ఆడుతున్నాం.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గోల్ కొడతాం

వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లుగానే ఇప్పుడు కూడా పార్టీలో కష్టపడే స్వభావం, అంకితభావం కలిగిన నాయకులు, కార్యకర్తల బలమైన టీమ్ ఉంది.కాంగ్రెస్ పార్టీకి ప్రజలతో ఉన్న అనుబంధం, క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకులు, కార్యకర్తలే మా బలం. బీఆర్ఎస్, బీజేపీ ఎన్ని రాజకీయ వ్యూహాలు పన్నినా ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం.రాష్ట్రంలో బీజేపీకి చెప్పుకోదగిన రాజకీయ విస్తరణ లేదని నా అభిప్రాయం. ప్రస్తుతం ఉన్న ఎనిమిది అసెంబ్లీ స్థానాలను నిలబెట్టుకోవడమే ఆ పార్టీకి పెద్ద సవాల్.ఎప్పుడు ఎలాంటి రాజకీయ పోరాటం చేయాలో మాకు తెలుసు. సరైన సమయంలో సరైన వ్యూహంతో ముందుకెళ్లి రాజకీయంగా విజయం సాధిస్తాం అని అన్నారు.

ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులకు కేంద్రం నుంచి సహకారం లభిస్తుందని ఆశిస్తున్నాం. ఎక్కడా విద్యుత్ సరఫరా సమయం తగ్గలేదు. హరీష్‌రావు మామ హనుమంతరావు తప్పు చేయనప్పుడు సర్వే నిర్వహణపై ఎందుకు స్టే తెచ్చుకున్నారని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లాలో ఎర్రవెల్లి, శివారు వెంకటాపూర్ గ్రామాల్లో సర్వే తుది దశకు చేరుకుందని తెలిపారు

కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిపై విచారణ చేస్తాం

హైదరాబాద్, నవంబర్ 21:

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తెలిపారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారి నుంచి ప్రతి పైసా తిరిగి వసూలు చేస్తామని స్పష్టం చేశారు. శనివారం పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, మేధావులు, విద్యావేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు బీజేపీలో చేరిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో బీజేపీ బలపడుతుండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో మెటా సంస్థ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనల వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారుల్లో ఆందోళన ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఏఐ గుర్తింపు సాఫ్ట్‌వేర్‌నే ఆధారంగా శిక్షించొద్దు

హైదరాబాద్,నవంబర్ 21 : కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా రూపొందించిన రచనలను గుర్తించే సాఫ్ట్‌వేర్ ఫలితాలనే ఆధారంగా చేసుకుని విద్యార్థులను అక్రమాలకు పాల్పడినవారిగా నిర్ధారించకూడదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఏఐ గుర్తింపు సాధనాలు తప్పు ఫలితాలు ఇచ్చే అవకాశం ఉందని, వాటి కారణంగా నిజాయితీగా పనిచేసిన విద్యార్థులు నష్టపోకూడదని అన్నారు.హైదరాబాద్‌లో జరిగిన కామన్వెల్త్ న్యాయ విద్యా సంఘం అంతర్జాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంగ్లాన్ని మాతృభాషగా మాట్లాడని విద్యార్థులు రాసిన వ్యాసాల్లో 60 శాతానికి పైగా రచనలను ఏఐతో రూపొందించినవిగా కొన్ని గుర్తింపు సాధనాలు తప్పుగా పేర్కొన్న అధ్యయనాన్ని ఆయన ప్రస్తావించారు. కేవలం యంత్రం ఇచ్చిన ఫలితం ఆధారంగా విద్యార్థిపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు.ఏఐ సాధనాలను పూర్తిగా నిషేధించడం ఆచరణ సాధ్యం కాదని, వాటి వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. విద్యార్థులు ఏఐ సహాయం తీసుకున్నప్పుడు ఆ విషయాన్ని వెల్లడించే విధానం ఉండాలన్నారు.

ప్రజాబలం

ఆదివారం, నవంబర్ 22, 2026

జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

- జర్నలిస్టుల ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
- ఇళ్ళస్థలాల సాధనకై ధర్నా చేసిన జర్నలిస్టులు





హైదరాబాద్, నవంబర్ 20: జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పోరాటానికి తన మద్దతు ఉంటుందని,ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. శుక్రవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధనకై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, పేద ప్రజల మాదిరిగా జర్నలిస్టులు కూడా పేదలేనని, వీరికి కూడా ప్రభుత్వం ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరారు. ధర్నా కు అధ్యక్షత వహించిన సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కోసం 18 ఏళ్ళుగా సొసైటీ పోరాడుతుందని, గత ప్రభుత్వాలు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టు సంఘం పేరుతో కొందరు సోకాల్డ్ జర్నలిస్టు నాయకులు తమ సొసైటీ పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి చర్యలను సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షురాలు హేమ సుదర్శన్, జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్ గౌడ, టీజేఎస్ అధికార ప్రతినిధి సలీమ్ పాషా, నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కోటేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్, సీనియర్ మహిళా జర్నలిస్టు ప్రియా చౌదరి తదితరులు పాల్గొని ధర్నాకు మద్దతు తెలియజేస్తూ ప్రసంగించారు. ఇంకా ఈ ధర్నాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కుంచం శ్రీనివాస్, వి. రవికుమార్, ఎం. రవికుమార్,సొసైటీ డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, వీరేశం,మహిళా జర్నలిస్టులు సీబీ లక్ష్మీ, నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

అందోల్ నియోజకవర్గం లో విద్యార్థుల చదువుకై బస్సులు నడిపించాలి



- ఆర్టీసీ మెదక్ రీజినల్ ఆఫీస్ సూపర్డెంట్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: విద్యార్థుల చదువుకై అందోల్ నియోజకవర్గంలో గల,చందంపేట,అల్మాయిపేట, సాయిబాన్ పేట గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ మెదక్ రీజినల్ ఆఫీస్ సూపర్డెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్రఉపాధ్యక్షులు ఎం, నర్సిములు, (వ్యకాస) అందోల్ కమిటీ కార్యదర్శి జి.రాజు,మాట్లాడుతూ, అందోల్ నియోజకవర్గం లో గల అల్మాయిపేట్, నుండి 40,మంది, చందంపేట,నుండి 20, మంది, సాయిబాన్ పేట, నుండి 50,మంది 3, గ్రామాల నుండి సుమారుగా 110,మంది విద్యార్థులు జోగిపేటకు, స్కూల్ మరియు కాలేజ్ నిమిత్తం వెళుతున్నారని అన్నారు,వీరికి ఈ 3, గ్రామాల గుండా బస్సు సౌకర్యం లేకపోవడంతో చదువుకు అంతరాయం కలుగుతుందని వెంటనేబస్సు సౌకర్యంకల్పిం చాలని డిమాండ్చే శారు.విద్యార్థుల చదువు కొనసాగించాలంటే కచ్చితంగా బస్సు సౌకర్యం కల్పించాల్సి ఉంటుందని,ఈ విషయం పై 3,గ్రామాల గ్రామపంచాయతీ తీర్మానం కాపీలతో గ్రామంలో విద్యార్థులు మరియు ప్రజలు సంతకాల సేకరణతో, డిపో మేనేజర్ కు 11/09/2026 నాడు వినతి పత్రాలు ఇచ్చిన, అధికారుల అశ్రద్ధ వల్ల బస్సులు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిపో మేనేజర్ ను అనేకసార్లు కలిసిన బస్సు సౌకర్యం కల్పించలేక పోతున్నారంటే విద్యార్థుల పట్ల చులకనగా చూడడమేనని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలని
, లేనియెడల విద్యార్థులతో
హైవేలను దిగ్బంధిస్తామని
హెచ్చరించారు....

పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు.. జర్నలిస్టుల హక్కులకు ముప్పు.. మీడియా విశ్వసనీయతకు విఘాతం!

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా అభివర్ణించే పత్రికా రంగం నేడు పెను సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఒకప్పుడు అధికార దుర్వినియోగాన్ని ప్రశ్నించిన కలాలు, ప్రజా సమస్యలపై పోరాడిన గళాలు, అవినీతిని బట్టబయలు చేసిన వార్తా సంస్థలు నేడు అనేక ఒత్తిళ్ల మధ్య ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ, సంపాదకీయ స్వాతంత్ర్యం, జర్నలిస్టుల వృత్తి భద్రత, మీడియా నైతిక విలువలు ఒక్కొక్కటిగా ప్రశ్నార్థకమవుతున్నాయి.నవంబర్ 16న నిర్వహించుకునే జాతీయ పత్రికా దినోత్సవం కేవలం వేడుకలకు, సభలకు, ప్రసంగాలకు పరిమితం మైపోయాయి. దేశంలో పత్రికా స్వేచ్ఛ ఏ స్థితిలో ఉంది? జర్నలిస్టుల హక్కులకు ఎంతవరకు రక్షణ ఉంది? మీడియా సంస్థలు తమ సామాజిక బాధ్యతను ఎంతవరకు నిర్వర్తిస్తున్నాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతుక్కోవాల్సిన సందర్భమిది.

■స్వేచ్ఛకు బదులు ఒత్తిళ్లు.. ప్రశ్నించే కలానికి కష్టాలు

భారత రాజ్యాంగంలోని 19(1)(అ) అధికరణం వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛకు హామీ ఇస్తోంది. పత్రికా స్వేచ్ఛకు ప్రత్యేక అధికరణం లేకపోయినా, ఈ రాజ్యాంగ హక్కులోనే దానికి రక్షణ లభిస్తోంది. అయితే ఆచరణలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే జర్నలిస్టులపై కేసులు, బెదిరింపులు, వేధింపులు, అరెస్టులు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని సందర్భాల్లో వార్తా కథనాల తొలగింపు, డిజిటల్ వేదికలపై ఆంక్షలు, పోలీసు చర్యలు కూడా స్వేచ్ఛాయుత జర్నలిజానికి సవాళ్లుగా మారుతున్నాయి.2026 ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచీలో భారత్ 180 దేశాల్లో 157వ స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే పరిణామం. గత ఏడాది 151వ స్థానంలో ఉన్న భారత్ ఆరు స్థానాలు దిగజారింది. జర్నలిస్టుల భద్రత, రాజకీయ-ఆర్థిక ఒత్తిళ్లు, మీడియా స్వతంత్రతపై అంతర్జాతీయ నివేదికలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను విస్మరించలేం.

యాజమాన్య ప్రయోజనాలే సంపాదకీయ విధానాలా? ఒకప్పుడు సంపాదకుడి కలానికి విశేషమైన స్వాతంత్ర్యం ఉండేది. వార్తల ఎంపిక, విశ్లేషణ, సంపాదకీయాల రూపకల్పనలో వృత్తిపరమైన విలువలకు ప్రాధాన్యం ఉండేది. కానీ నేడు అనేక మీడియా సంస్థల్లో యాజమాన్యాల వ్యాపార ప్రయోజనాలు, రాజకీయ సంబంధాలు, ప్రకటనల ఆదాయాలు సంపాదకీయ విధానాలను ప్రభావితం చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ప్రకటనలు నిలిపివేస్తారనే భయం, కార్పొరేట్ సంస్థల వ్యాపార ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన, రాజకీయ నాయకులతో సంబంధాలు తెగిపోతాయనే సంకోచం వార్తల స్వరూపాన్ని మార్చేస్తున్నాయి. పాలకులను ప్రశ్నించాల్సిన మీడియా కొన్నిసార్లు వారిని సమర్థించే వేదికగా మారుతోందనే విమర్శ ప్రజల్లో వినిపిస్తోంది. అదే సమయంలో మీడియా సంస్థల ఆర్థిక మనుగడ, ఉద్యోగుల జీతభత్యాలు, సాంకేతిక మార్పుల వ్యయాలు వంటి వాస్తవ సమస్యలను కూడా విస్మరించలేం. అయినప్పటికీ వ్యాపార ప్రయోజనాలకు ప్రజా ప్రయోజనాలు బలికాకూడదు.

■జర్నలిస్టుల జీవితాలకు భద్రత ఏది?

దశాబ్దాల పాటు ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చిన సీనియర్ జర్నలిస్టులు వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు, వైద్య ఖర్చులు, మందుల భారంతో సతమతమవుతున్నారు. ఇతర రంగాల్లో పదవీ విరమణ అనంతరం లభించే సామాజిక భద్రతకు భిన్నంగా పాత్రికేయులకు సమగ్ర పెన్షన్ వ్యవస్థ లేకపోవడం విచారకరం.జర్నలిస్టుల సంక్షేమం గురించి మాట్లాడే ప్రభుత్వాలు వారి వృత్తి భద్రత, వేతనాలు, బీమా, పెన్షన్ వంటి అంశాలపై సమగ్ర విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

పత్రికా రంగంలో పనిచేసే వేలాది మంది జర్నలిస్టులకు నేటికీ ఉద్యోగ భద్రత లేదు. నియామక పత్రాలు లేవు, నిర్ణీత వేతనాలు లేవు, సమయానికి జీతాలు అందవు, పదవీ విరమణ ప్రయోజనాలు అనిశ్చితం. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పత్రికలు, వార్తా సంస్థలు, ప్రాంతీయ మీడియా, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, స్ట్రింగర్లు తీవ్ర అభద్రతను ఎదుర్కొంటున్నారు.యూనియన్ల మధ్య పోటీ.. ఐక్యతకు విఘాతం. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో ట్రేడ్ యూనియన్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంది. కానీ సంఘాల మధ్య ఆధిపత్య పోరు, రాజకీయ అనుబంధాలు, వ్యక్తిగత ప్రయోజనాలు, పరస్పర విమర్శలు పెరిగితే అసలు లక్ష్యం దెబ్బతింటుంది. జర్నలిస్టుల సమస్యలపై ఉమ్మడి పోరాటం చేయాల్సిన సంఘాలు పరస్పర పోటీల్లో మునిగిపోవడం ఆత్మపరిశీలనకు అర్హమైన అంశం.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జర్నలిస్టు సంఘాలు వృత్తిపరమైన హక్కుల సాధనకు, అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా, సంక్షేమ పథకాల కోసం కృషి చేస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత, వేతనాల అమలు, పెన్షన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టుల గుర్తింపు వంటి మౌలిక అంశాలపై మరింత ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది.

డిజిటల్ మీడియా.. వేగం పెరిగింది, విశ్వసనీయత తగ్గుతోందా? సాంకేతిక విప్లవం పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. డిజిటల్ మీడియా, సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ ఛానళ్లు, కృత్రిమ మేధస్సు సమాచార ప్రసారాన్ని వేగవంతం చేశాయి. అయితే ఈ వేగం మధ్య వాస్తవ నిర్ధారణకు ప్రాధాన్యం తగ్గుతున్న సందర్భాలున్నాయి.ధ్రువీకరించని వార్తలు, తప్పుడు ప్రచారాలు, వ్యక్తిత్వ హననం, పెయిడ్ న్యూస్, సంచలనాత్మక శీర్షికలు, రాజకీయ దుష్ప్రచారాలు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. వార్తకు, అభిప్రాయానికి మధ్య తేడా చెరిగిపోతోంది. జర్నలిజం స్థానంలో కొన్నిచోట్ల ప్రచార యంత్రాంగం పనిచేస్తోందనే అభిప్రాయం బలపడుతోంది.ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2025 జాతీయ పత్రికా దినోత్సవ చర్చకు 'తప్పుడు సమాచార వ్యాప్తి నేపథ్యంలో పత్రికల విశ్వసనీయతను కాపాడటం' అనే అంశాన్ని ఎంపిక చేయడం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. పత్రికా మండలి పాత్ర.. పరిమితులెన్నో!1966 నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తన కార్యకలాపాలను ప్రారంభించింది. స్వేచ్ఛాయుత, బాధ్యతాయుత పత్రికా వ్యవస్థను పరిరక్షించడం, పత్రికా ప్రమాణాలను పెంపొందించడం, బాహ్య ప్రభావాల నుంచి మీడియా స్వాతంత్ర్యాన్ని కాపాడటం దీని ప్రధాన లక్ష్యాలు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో పత్రికా మండలి అధికారాలు, దాని నిర్ణయాల అమలు సామర్థ్యం, డిజిటల్ మీడియాపై దాని పరిధి వంటి అంశాలపై పునరాలోచన అవసరం.



ప్రెస్ కౌన్సిల్ కేవలం నైతిక హితబోధక సంస్థగా మిగిలిపోకుండా పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే పరిణామాలపై మరింత సమర్థంగా స్పందించే వ్యవస్థగా ఎదగాలి. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ నిర్బంధాలు జరిగినప్పుడు వేగవంతమైన విచారణ, బాధ్యులపై చర్యలు తీసుకునే వ్యవస్థ ఉండాలి.

మారాల్సింది ప్రభుత్వాలే కాదు.. మీడియా కూడా! పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే కాదు, మీడియా యాజమాన్యాలు, సంపాదకులు, జర్నలిస్టులపైనా ఉంది. వార్తలను వక్రీకరించడం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వృత్తిని ఉపయోగించుకోవడం, నిరాధార ఆరోపణలు చేయడం, రాజకీయ పక్షపాతంతో వ్యవహరించడం వంటి ధోరణులకు స్వస్తి పలకాలి.ప్రజలకు వాస్తవాలను అందించడం, అధికారాన్ని ప్రశ్నించడం, బలహీన వర్గాల గొంతుకగా నిలవడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడం మీడియా ప్రాథమిక బాధ్యత. విమర్శ అంటే వ్యతిరేకత కాదు. ప్రశ్నించడం అంటే ప్రభుత్వ వ్యతిరేకత కాదు. అధికారంలో ఎవరున్నా ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే నిలదీయడమే అసలైన పాత్రికేయ ధర్మం.

■నాలుగో స్తంభాన్ని నిలబెట్టుకోవాలి!

జాతీయ పత్రికా దినోత్సవం మొక్కుబడిగా జరుపుకున్న సందర్భంగా కొన్ని మౌలిక సంస్కరణలు అత్యవసరం. జర్నలిస్టులకు చట్టబద్ధమైన ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు కల్పించాలి. సీనియర్, విశ్రాంత జర్నలిస్టులకు గౌరవప్రదమైన నెలవారీ పెన్షన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు సమర్థవంతమైన రక్షణ వ్యవస్థ ఉండాలి.ప్రభుత్వ ప్రకటనల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేకుండా పారదర్శక విధానం అమలు చేయాలి. సంపాదకీయ స్వాతంత్ర్యానికి చట్టపరమైన, సంస్థాగత రక్షణ కల్పించాలి. జర్నలిస్టు సంఘాలు రాజకీయ అనుబంధాలకు అతీతంగా ఐక్య కార్యాచరణ చేపట్టాలి. డిజిటల్ జర్నలిజంలో వాస్తవ నిర్ధారణ, నైతిక విలువలు, బాధ్యతాయుత సమాచార ప్రసారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

నాలుగో స్తంభం కూలిపోతే దాని శిథిలాలు మీడియాకే పరిమితం కావు. ప్రజాస్వామ్య పునాదులనే బలహీనపరుస్తాయి. పత్రికా స్వేచ్ఛ లేకుండా ప్రజాస్వామ్యానికి పరిపూర్ణత ఉండదు. అధికారాన్ని ప్రశ్నించలేని మీడియా ప్రజల గొంతుకగా నిలవలేదు. యాజమాన్యాల ప్రయోజనాలకు, రాజకీయ శక్తుల ఒత్తిళ్లకు తలవంచే పాత్రికేయ వ్యవస్థ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోలేదు.ఒకప్పుడు కలం కత్తికంటే పదునైనదని చెప్పేవారు. నేడు ఆ కలానికి స్వేచ్ఛ ఉందా? దాన్ని పట్టుకున్న జర్నలిస్టుకు భద్రత ఉందా? అతని కుటుంబానికి భవిష్యత్తుపై భరోసా ఉందా? అన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

పత్రికా స్వేచ్ఛ అనేది జర్నలిస్టుల ప్రత్యేక హక్కు మాత్రమే కాదు.. ప్రజల ప్రజాస్వామిక హక్కు కూడా! జాతీయ పత్రికా దినోత్సవం నాడు సభలు, సన్మానాలు, శుభాకాంక్షలతో సరిపెట్టకుండా పత్రికా రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమాజం, ప్రభుత్వాలు, జర్నలిస్టు సంఘాలు, మీడియా యాజమాన్యాలు, ఆత్మపరిశీలన చేసుకోవాలి. కూలిపోతున్న నాలుగో స్తంభాన్ని కాపాడుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యవసరం. కలానికి స్వేచ్ఛ.. జర్నలిస్టుకు భద్రత.. మీడియాకు విశ్వసనీయత.. ఇవే ముఖ్యం

జాతీయ జర్నలిస్ట్ దినోత్సవం రోజున శుభాకాంక్షలు తెలుపడమే తప్ప వారికీ ప్రత్యేక పతకాలు ప్రభుత్వాలు ప్రకటన కోసం ఇంకా వేచి చూడాల్సిందే నా!

--- వెంకటయోగి రఘురామ్
సీనియర్ జర్నలిస్ట్

ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన

- ములుగు నియోజకవర్గ ఇన్చార్జి చిటమట రఘు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 21ఏటూరు నాగారం: ఏటూర్ నాగారం మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ 12వ మహాసభ సందర్భంగా ములుగు నియోజకవర్గ ఇన్చార్జి చిటమట రఘు జెండా ఆవిష్కరించడం జరిగినదిఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ

1. కాంగ్రెస్ ప్రభుత్వము మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ కి బదులుగా సొసైటీ లకే డబ్బులను బదిలీ చేసి నాణ్యమైన చేప పిల్లలను ఖరీదు చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు అదేవిధంగా గత ప్రభుత్వంలో నాణ్యమైన చేప పిల్ల పంపిణీ చేయకపోవడంతో చేపలు పెరగక మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి జరగలేదని అన్నారు.
2. ముదిరాజులను బిసి-డి నుండి "ఏ"లోకి పునరుద్ధరణ చేయాలని అన్నారు.
3. మత్స్యకారులందరికీ 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు
4. మత్స్యకారుల అభివృద్ధి కోసం మత్స్యకారుల పిల్లల చదువుల కోసం ప్రత్యేక బడ్జెట్ను ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు
5. ప్రతి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయాలకు ముదిరాజ్ కమ్యూనిటీ హాళ్ళకు నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు నకిర బోయిన రమేష్ ముదిరాజ్. చింతకింది రాజు ముదిరాజ్. బాస పుల్లయ్య ముదిరాజ్, బాసరవి ముదిరాజ్,
గాడి చెర్ల సత్యం ముదిరాజ్ గాడిచర్ల సాంబయ్య బండి శ్రీనివాస్ ముదిరాజ్, భాష జగ్గయ్య ముదిరాజ్, భాష శేఖర్ ముదిరాజ్, ముదిరాజ్, గీ కురు సాంబమూర్తి ముదిరాజ్, గీకురూ అనిల్ ముదిరాజ్, గేకురు లింగయ్య ముదిరాజ్ గీకూరు లక్ష్మీనారాయణ ముదిరాజ్, నీరటి విజేందర్ ముదిరాజ్, నకిరా బోయిన రాజ్ కుమార్,
ఎద్దు సత్యం ముదిరాజ్, ఎద్దు జగదీష్
నాగుల బాలకృష్ణ, ముదిరాజ్,
కంకణాల రఘు ముదిరాజ్
తదితరులు పాల్గొన్నారు
జై మత్స్యకారులు
జై ముదిరాజ్ జై జై ముదిరాజ్



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



జహీరాబాద్, నవంబర్ 21 ప్రజాబలం ప్రతినిధి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షను స్థానిక ప్రగతి సైన్స్ సెంటర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్ఐ లవ కుమార్ హాజరయ్యారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక 37 ఏళ్లుగా కృషి చేస్తోందన్నారు. మూఢనమ్మకాలతో ప్రజలు ధనం, ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్ముకుండా 'ఎందుకు, ఏమిటి, ఎలా' అని ప్రశ్నించి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. డాక్టర్ శివబాబు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే సైన్స్‌పై అవగాహన కల్పిస్తే విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో ఎం. రామచంద్రయ్య, సువర్ణ టీచర్, ఐ. ప్రతాప్ కుమార్, జై భీమ్, సఫవి, అలైఖ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి కార్మికులకు 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలి



- **21వ తేదీ దాటినా అక్టోబర్ జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి -- సీఐటీయూ**

జహీరాబాద్, నవంబర్ 21 ప్రజాబలం ప్రతినిధి: ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెలా 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. అక్టోబర్ నెల వేతనాలు 21వ తేదీ దాటినా చెల్లించకపోవడంపై కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు ప్రతినెలా 20వ తేదీ తర్వాత వేతనాలు చెల్లించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కుటుంబ పోషణ, విధులకు రాకపోకలు సాగించేందుకు కార్మికులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రతి నెలా 7వ తేదీలోపు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకో వాలని, ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) జహీరాబాద్ ఆస్పత్రి కమిటీ అధ్యక్షుడు బండి సుధాకర్, నాయకులు వసీం, పవన్, కృష్ణ, రాణి, పుష్పమ్మ, మారుతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో సవాళ్లను అధిగమించేలా ఆయిల్‌పామ్ తోటల యాజమాన్యం చేపట్టాలి



- **ముత్తారం గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన**

పెద్దపల్లి, నవంబర్-21, ప్రజాబలం ప్రతినిధి : ఎల్‌నినో పరిస్థితుల్లో ఆయిల్‌పామ్ సాగులో నీటి, పోషక యాజమాన్యం అత్యంత కీలకం అని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ అన్నారు. ముత్తారం గ్రామంలో ఎలినినో ప్రభావం ఆయిల్ ఫామ్ సాగు పై పంటల మార్పిడి పై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్‌పామ్ సాగు ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ తోటల్లో సమర్థవంతమైన నీటి యాజమాన్యం, సమతుల్య పోషకాల వినియోగం ద్వారా పుష్పాల అభివృద్ధి, గెలల ఏర్పాటు, అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా కోకో సాగు చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని, కోకో సాగుకు కూడా ఉద్యానవన శాఖ ద్వారా రాయితీ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామ గుండం ఉద్యానవన అధికారి జ్యోతి, ఉద్యానవన విస్తరణ అధికారి రాజశేఖర్, వ్యవసాయ శాఖ అధికారి అనూష, విస్తరణ అధికారి మనీషా ఆయిల్‌పామ్ క్షేత్రస్థాయి సిబ్బంది మరియు ముత్తారం గ్రామ సర్పంచ్ రవీందర్‌రావు, పీసీసీస్ చైర్మన్ రాజిరెడ్డి, జగన్ మోహన్ రావు, రైతులు పాల్గొన్నారు.

100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జన్మదిన శుభాకాంక్షలు



హైద్రాబాద్ నవంబర్ 20(ప్రజాబలం ప్రతినిధి): ఐ ఐ టి చుక్క రామయ్య 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చుక్క రామయ్యకుఉద్ధవ్ శివ సేన రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సుదర్శన్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ కొన్ని లక్షల మందికి చదువు అభ్యాసం నేర్పించి ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన గొప్ప మేధావి ఐఐటి రామయ్య ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ విద్యార్థులను తయారుచేసిన రామయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి ఘనంగా సత్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ప్రజారోగ్యమే ప్రాధాన్యం పేదల ఆరోగ్యానికి భరోసానే లక్ష్యం

- **రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:ప్రజల సంతాన స్వప్నానికి అండగా మంత్రి దామోదర రాజనర్సింహ కృషి, గాంధీ ఆస్పత్రి (ఐవీఎఫ్)తో మూడు కుటుంబాల్లో ఆనందం,ఆర్థికపరిస్థితులు ఎలా ఉన్నా ప్రతి దంపతులకు సంతాన సాఫల్య వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆధునిక (ఐవీఎఫ్) వైద్య సేవలు మరింతబలోపేతం అవుతున్నాయి, మంత్రి కృషితో ప్రభుత్వ జూవైద్యరంగంలో కీలక ముంద డుగులు,గాంధీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత (ఐవీఎఫ్)చికిత్స ద్వారా ఎన్నో ఏళ్లుగా సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతులకు కొత్త ఆశలువరంగల్,వికారాబాద్, యాదాద్రి భువనగిరి, జిల్లాలకు చెందినముగ్గురు దంపతులకు సంతాన భాగ్యం,తొమ్మిదేళ్ల నిరీక్షణ తర్వాత ఒకే కాన్పులో ముగ్గురు మగ శిశువులకు జన్మనిచ్చిన మహిళ,
32, వారాలకే జన్మించిన ముగ్గురు శిశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించి ఆరోగ్యంగా ఇంటికి పంపించిన గాంధీ వైద్య బృందం, గాంధీ, పేట్లబురుజు ప్రభుత్వ ఆస్పత్రుల్లో (ఐవీఎఫ్)సేవలను మరింతబలోపేతం చేయడం,భవిష్యత్తు లోదశలవారీగా జిల్లాలకు కూడా(ఐవీఎఫ్) సేవలను విస్తరించే దిశగా చర్యలు,మంత్రి దామోదర రాజనర్సింహ, సంకల్పం ఒక్కటే,ప్రైవేట్‌ఆస్పత్రుల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేయలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు కూడా అత్యాధునిక సంతాన సాఫల్య వైద్యం ఉచితంగా అందాలి,ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏకుటుంబమూ మాతృత్వపు మధురానుభూతికి దూరం కాకూడదు,గాంధీ ఆస్పత్రి వైద్యులు,(ఐవీఎఫ్) నిపుణులు,(ఎంబ్రియాలజిస్టులు,) నర్సులు, వైద్య సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు.....

ఎన్టీపీసీ ఆర్ఎఫ్‌సీఎల్‌లో అమ్మోనియా గ్యాస్ లీకేజీపై మాక్ డ్రిల్

- **అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు మాక్ డ్రిల్స్ కీలకం: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



పెద్దపల్లి/గోదావరిఖని, నవంబర్-21, ప్రజాబలం ప్రతినిధి : రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్టీపీసీ ఆర్ఎఫ్‌సీఎల్ పరిశ్రమలో అమ్మోనియా గ్యాస్ లీకేజీ సంభవించిన పక్షంలో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర రక్షణ, సహాయక చర్యలపై ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్టీపీసీ, సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రమాదకరమైన పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో, సమర్థవంతంగా స్పందించకపోతే ప్రాణ,ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో భద్రతా సిబ్బంది అనుసరించాల్సిన విధానాలు,ప్రమాద తీవ్రతను నియంత్రించడం, బాధితులను సురక్షితంగా రక్షించడం వంటి అంశాలపై క్షేత్రస్థాయి ప్రాక్టికల్ అవగాహన కల్పించడమే మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వివిధ విభాగాల సిబ్బంది సమన్వయంతో వేగంగా స్పందించే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.అలాగే భద్రతా ఏర్పాట్లలో ఉన్న లోపాలను ముందుగానే గుర్తించి, వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు.
స్థానిక పోలీస్ యంత్రాంగం, పరిశ్రమల భద్రతా విభాగాలు,రెస్క్యూ బృందాలు,ప్రాజెక్టు నిర్వహణ సిబ్బంది మధ్య పరస్పర సమన్వయం మరింత బలోపేతం కావడానికి ఇటువంటి మాక్ డ్రిల్స్ ఎంతగానో దోహదపడతాయని సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.
ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే లక్ష్యంగా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా, సంసిద్ధంగా ఉండాలని సీపీ సూచించారు.
ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఎన్టీపీసీ ఎస్ఐలు వెంకట స్వామి, స్రవంతి, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఎన్టీపీసీ అధికారులు, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు చెక్కుల పంపిణి
తెలంగాణ రక్షణ సేన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కోల శ్రీనివాస్



రసంగా రెడ్డి జిల్లా నవంబర్ 21;(ప్రజాబలం ప్రతినిధి) :విద్యార్థుల్లో విద్యాపరమైన ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో, శ్రీరామ్ గ్రూప్ సహకారంతో నేడు జెల్లుగూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో విద్యా ప్రతిభను అభినందిస్తూ చెక్కును అందజేశారు.
అనంతరం ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. మహేశ్వరం యమండలంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ.2 కోట్ల ప్రైజ్ మనీ అందించే లక్ష్యంతో విద్యార్థుల్లో విద్యాపరమైన పోటీ తత్వాన్ని, సాధించాలనే తపనను పెంపొందించాలని కోల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రక్షణ సేన మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా శ్రీనివాస్, శ్రీరామ్ గ్రూప్ రీజినల్ మేనేజర్ సోమ శ్రీధర్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల శివారెడ్డి. మేనేజర్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల శివారెడ్డి. జిల్లా అధ్యక్షులు పురం మహేందర్ రెడ్డి, డా. ఏం. స్వప్న, టిఆర్ఎస్ నాయకులు సుచరిత రెడ్డి, వినోద్,, జూలా శివ యాదవ్, నర్సింలు , మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో నిర్వహించారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉప ప్రధానో పాధ్యాయులు ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించడం, వారి కృషికి తగిన ప్రోత్సాహం అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి తోడ్పడటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశం**



వేములవాడ ప్రజాబలం ప్రతినిధి (నవంబర్ - 21) (ప్రజాబలం): వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, సిబ్బంది పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో సీసీటీఎన్ఎస్ (సి సి టి ఎన్ ఎస్) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ (యుఐ) కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి కేసు పురోగతిని నిరంతరం సమీక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.వివిధ ప్రాంతాల నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ప్రణాళిక రూపొందించి ట్రాఫిక్ నియంత్రణ విధులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో ఎస్పీ వెంట డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సీఐ వీరప్రసాద్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

94 ఏళ్ల టెస్ట్ రికార్డు బద్దలు కొట్టిన భారత టాప్-5 బ్యాటర్లు..!



వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మూడో రోజు ఆటలో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో 486/4 పరుగులు సాధించి 118 పరుగుల కీలక ఆధిక్యం సంపాదించారు. ఈ మ్యాచులో టీమిండియా టాప్ - 5 బ్యాటర్లు అరుదైన రికార్డు సాధించారు. 94 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో విదేశీ గడ్డపై ఒకే ఇన్నింగ్స్‌లో టాప్-5 బ్యాటర్లందరూ (జైస్వాల్ 85, రాహుల్ 136, పడిక్కల్ 80, గిల్ 98, పంత్ 55లి) కనీసం అర్ధశతకం సాధించడం ఇదే తొలిసారి.

వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మూడో రోజు ఆటలో భారత బ్యాటర్లు చరిత్ర సృష్టించారు. ఆట ముగిసే సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 486 పరుగులు చేసి 118 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఈ ఇన్నింగ్స్‌లో భారత టాప్-5 బ్యాటర్లందరూ 50కి పైగా పరుగులు సాధించడం విశేషం. 94 ఏళ్ల భారత టెస్ట్ చరిత్రలో విదేశీ గడ్డపై ఇలా జరగడం ఇదే మొట్టమొదటిసారి. గతంలో నాలుగుసార్లు భారత టాప్-5 బ్యాటర్లు ఈ ఘనత సాధించినప్పటికీ, అవన్నీ స్వదేశంలోనే నమోదయ్యాయి.న్యూజిలాండ్‌తో మ్యాచులో ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (85), కేఎల్ రాహుల్ (136) శుభారంభం ఇవ్వగా, దేవదత్ పడిక్కల్ (80), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (98), రిషబ్ పంత్ (62 బంతుల్లో 55లి) సత్తాచాటారు.టెస్ట్ ఇన్నింగ్స్‌లో భారత్ టాప్-5 బ్యాటర్లు 50+ స్కోర్లు సాధించిన సందర్భాలు ..కాగా మూడో రోజు ఆట తర్వాత సెంచరీ హీరో కేఎల్ రాహుల్ విలేకరులతో మాట్లాడాడు. తన కెరీర్‌లో ఎదుర్కొన్న క్లిష్ట దశలు, తాజా విజయ రహస్యాలను పంచుకున్నాడు. 290 బంతులు ఎదుర్కొని 136 పరుగులు చేసిన రాహుల్, తన టెస్ట్ కెరీర్‌లో 13వ శతకంతో పాటు నాలుగు రాజుచీూా దేశాలలో (దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) టెస్ట్ సెంచరీలు పూర్తి చేసుకున్న అరుదైన భారత బ్యాటర్ల జాబితాలో చేరాడు.

పాట్ కమ్మిన్స్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా ఫుల్ సపోర్ట్.. సాండ్‌పేపర్ వివాదంపై కీలక ప్రకటన..!



2018 దక్షిణాఫ్రికా పర్యటనలో చోటుచేసుకున్న సాండ్ పేపర్ గేట్ వివాదంపై మళ్లీ వివాదం చెలరేగిన నేపథ్యంలో, టెస్ట్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించింది. జోష్ హేజిల్‌వుడ్ చేసిన సంచలన వ్యాఖ్యల అనంతరం సీఏ చైర్మన్ డేవిడ్ బూన్, సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ శుక్రవారం సిడ్నీలో కమ్మిన్స్‌తో సమావేశమయ్యారు. 2018 పర్యటనలో పాల్గొన్న ఆటగాళ్లు, సిబ్బంది తమ అనుభవాలను ప్రైవేట్‌గా పంచుకునేందుకు ఏర్పాటు చేసిన స్వతంత్ర ఫోరమ్‌కు హాజరవుతానని కమ్మిన్స్ స్పష్టం చేశాడు.2018 దక్షిణాఫ్రికా పర్యటనలో చోటుచేసుకున్న బాల్ ట్యాంపరింగ్ ఘటనపై మరోసారి చర్చలు రాజుకున్న నేపథ్యంలో, ఆస్ట్రేలియా టెస్ట్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు ఏకగ్రీవంగా అండగా నిలిచింది. జోష్ హేజిల్‌వుడ్ తన భవిష్యత్తుపై చేసిన వ్యాఖ్యల తర్వాత ప్రత్యేకంగా సమావేశమైన బోర్డు, కమ్మిన్స్ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేసింది. శుక్రవారం సిడ్నీలో క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మన్ డేవిడ్ బూన్, సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ కమ్మిన్స్‌తో భేటీ అయ్యి ప్రస్తుత పరిస్థితులు, త్వరలో జరగనున్న న్యూజిలాండ్ సిరీస్ వంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా సీఏ చైర్మన్ డేవిడ్ బూన్ మాట్లాడుతూ.. ఈ క్లిష్ట సమయంలో ఓపిక, నిబద్ధతో ఆస్ట్రేలియా క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ వారం ఏర్పాటు చేసిన స్వతంత్ర ఫోరమ్ ముందు ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్ తమ అభిప్రాయాలను నిర్భయంగా చెప్పాలని సూచించారు. త్వరలోనే టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ప్రచురిస్తామని పేర్కొన్నారు. గత ఎనిమిదేళ్లలో కమ్మిన్స్, ఇతర నాయకులు జట్టులో నెలకొల్పిన సంస్కృతి పట్ల గర్వపడుతున్నామన్నారు. కమ్మిన్స్ నిజాయితీపై ఎలాంటి అనుమానాలు లేవని బూన్ స్పష్టం చేశారు.కెప్టెన్ పాట్ కమ్మిన్స్ మాట్లాడుతూ.. శుక్రవారం డేవిడ్, టాడ్‌లతో మాట్లాడటం ఎంతో విలువైందని తెలిపాడు. ఆస్ట్రేలియా కెప్టెన్‌గా ఉండటం గొప్ప బాధ్యత అని, దానిని ఎప్పటికీ తేలికగా తీసుకోనని చెప్పాడు. 2018 నాటి ఆటగాళ్లు, సిబ్బందితో మాట్లాడిన డేవిడ్, టాడ్‌ల ప్రయత్నాన్ని ప్రశంసించిన కమ్మిన్స్, స్వతంత్ర ఫోరమ్‌కు తాను 100 శాతం మద్దతు ఇస్తానని, తప్పకుండా హాజరవుతానని వెల్లడించాడు.

'అదే జరిగితే రిటైర్మెంట్ ఇస్తా'.. క్రికెట్ ఆస్ట్రేలియాకు జోష్ హేజిల్‌వుడ్ వార్నింగ్..!



2018 సాండ్‌పేపర్ గేట్ వివాదంపై కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ చేసిన తాజా ఆరోపణల నేపథ్యంలో ఆస్ట్రేలియా టెస్ట్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌కు సీనియర్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ బహిరంగంగా మద్దతు పలికాడు. బాల్ ట్యాంపరింగ్ విషయం కమ్మిన్స్‌కు ముందే తెలుసన్న ఆరోపణలపై అతడిని టెస్ట్ కెప్టెన్సీ నుంచి తొలగిస్తే, తాను జాతీయ జట్టు నుంచి తప్పుకునే విషయాన్ని పరిశీలిస్తానని 35 ఏళ్ల హేజిల్‌వుడ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.

డిసెంబర్ 9న పెర్త్ వేదికగా న్యూజిలాండ్‌తో తొలి టెస్ట్ ప్రారంభం కానున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియా క్రికెట్‌లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. 2018 దక్షిణాఫ్రికా పర్యటనలో చోటుచేసుకున్న 'సాండ్‌పేపర్ గేట్' బాల్ ట్యాంపరింగ్ వివాదం ఆస్ట్రేలియా క్రికెట్‌ను మరోసారి కుదిపేస్తోంది. ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్, తాజాగా కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ ఆ ఘటన గురించి "జట్టులో అందరికీ తెలుసు" అని సంచలన ఆరోపణలు చేయడంతో, ప్రస్తుత టెస్ట్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అతడిని కెప్టెన్సీ నుంచి తప్పించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ తరుణంలో ఆసీస్ సీనియర్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ కమ్మిన్స్‌కు అండగా నిలుస్తూ సంచలన హెచ్చరిక జారీ చేశాడు.ఒకవేళ ఈ వివాదం కారణంగా పాట్ కమ్మిన్స్‌ను టెస్ట్ కెప్టెన్సీ నుంచి తొలగిస్తే, తాను జాతీయ జట్టుకు ఆడటం మానేసే విషయాన్ని తీవ్రంగా ఆలోచిస్తానని 35 ఏళ్ల హేజిల్‌వుడ్ స్పష్టం చేశాడు! 'కోడ్ స్పోర్ట్స్'తో మాట్లాడుతూ.. బాన్‌క్రాఫ్ట్ 4,000 పదాల ఆర్టికల్ ప్రచురించినప్పటి నుంచి కమ్మిన్స్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శల దాడి జరుగుతోందని మండిపడ్డాడు. "భవిష్యత్తులో సాండ్‌పేపర్ వంటి ఘటనలు మళ్లీ ఎప్పటికీ జరగని స్థాయికి జట్టును కమ్మిన్స్ తీసుకొచ్చాడు. అతడు ఒక గొప్ప నాయకుడు. జట్టులో ఎవరిని అడిగినా ఇదే సమాధానం చెబుతారు" అని హేజిల్‌వుడ్ పేర్కొన్నాడు.

డిసెంబర్ 9న పెర్త్ వేదికగా న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో కమ్మిన్స్ కాకుండా మరొకరు కెప్టెన్‌గా ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో తనకు అర్థం కావడం లేదని హేజిల్‌వుడ్ అన్నాడు. కమ్మిన్స్‌ను బలవంతంగా తప్పిస్తే, తన కెరీర్‌లో 82వ టెస్ట్ మ్యాచ్ ఆడకపోవడంపై కూడా నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని తెలిపాడు. 2021లో కమ్మిన్స్, స్టార్క్, నాథన్ లైయాన్‌లతో కలిసి తాను సంతకం చేసిన ప్రకటనకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, మైదానంలోకి సాండ్‌పేపర్ తీసుకెళ్లిన విషయం తమకు తెలియదని హేజిల్‌వుడ్ పునరుద్ఘాటించాడు.2018 కేప్‌టౌన్ టెస్ట్ ముగిసిన వెంటనే జరిగిన రెండు మూడు గంటల సుదీర్ఘ విచారణలో తాను చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నానని 313 టెస్ట్ వికెట్ల వీరుడు హేజిల్‌వుడ్ తెలిపాడు. సాండ్‌పేపర్ వాడకం ప్రణాళికలో తాను భాగస్వామిని కాదని, మైదానంలో విదేశీ వస్తువులు వాడుతున్నట్లు తనకు అవగాహన లేదని స్పష్టం చేశాడు. పోర్ట్ ఎలిజబెత్ టెస్ట్ టీ విరామంలో కోచ్ డారెన్ లీమన్, బౌలింగ్ కోచ్ డేవిడ్ సాకర్ సమక్షంలో వార్నర్ ఈ ప్రతిపాదన తెచ్చాడని బాన్‌క్రాఫ్ట్ ఆరోపించిన నేపథ్యంలో, హేజిల్‌వుడ్ వ్యాఖ్యలు ఆసీస్ డ్రెస్సింగ్ రూమ్‌లో వేడిని మరింత పెంచాయి.

ఏకంగా 14 శాతం కుప్పకూలిన ఎన్విడియా షేర్లు.. యాపిల్, మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్ అన్నీ దాటేశాయ్!



ఏఐ స్టాక్స్‌లో భారీగా అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో అమెరికా స్టాక్ ఇండెక్స్‌లు భారీగా కుదేలవుతున్నాయి. నాస్‌డాక్ కాంపోజిట్ ఇండెక్స్ ఒక్క సెషన్‌లో 1200 పాయిం ట్లకు పైగా (5 శాతానికిపైగా) నష్టపోయింది. ఇతర సూచీలు డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్, ఎస్ అండ్ పీ 500 సూచీలు కూడా భారీగా తగ్గి కరెక్షన్ మోడ్‌లోకి ప్రవేశించాయి. ఇక్కడ మైక్రాన్, బ్రాడ్‌కామ్, ఎన్విడియా సహా పలు స్టాక్స్ భారీగా కుదేలయ్యాయి. ఇక్కడ మనం ఎన్విడియా స్టాక్ గురించి మాట్లాడుకుందాం. తాజాగా నవంబర్ 20 (శుక్రవారం) సెషన్‌లో ఏకంగా 14 శాతానికి మించి కుదేలైంది. కిందటి సెషన్‌లో 145.98 డాలర్ల వద్ద స్టాక్ ధర ముగియగా స్వల్ప నష్టంతో ప్రారంభమై చివరకు 14.01 శాతం నష్టంతో 125.53 డాలర్ల వద్ద సెషన్ ముగించింది. ఇంట్రాడేలో 124.50 డాలర్ల వద్ద సరికొత్త 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకింది.

ఎన్విడియా స్టాక్ భారీ పతనంతో ఇన్వెస్టర్ల సంపద భారీగా తగ్గింది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ 3.03 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర 243.37 డాలర్లుగా ఉండగా, కనిష్ఠ ధర 124.50 డాలర్లుగా ఉంది. ఇక్కడ గరిష్ఠ స్థాయి నుంచి ఈ స్టాక్ ఏకంగా 50 శాతం వరకు కుదేలైంది. గత 5 రోజుల్లో 21 శాతానికిపైగా పడిపోగా, నెల రోజుల్లో 44 అప్పుడు గ్రాము బంగారం రూ.4,540కే కొన్నారు.. ఇప్పుడు రూ.13,345.. ప్రకటనతో చేతికి రూ.2.93 లక్షలు!

ఇన్వెస్టర్ల కొంప ముంచుతోన్న 'బంగారం, వెండి'.. ఒక్కరోజే భారీగా పడిన . ముందుగా ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ వివాహేతర సంబంధాలు బయటపడ్డప్పటి నుంచి ఈ స్టాక్ కుదేలవుతూ వచ్చింది. తొలుత చైనా గూఢచారిగా భావిస్తున్న అలిస్ హువాంగ్‌తో వ్యవహారం బయటపడటం, దీనిని హువాంగ్ ఒప్పుకోవడం జరిగాయి. ఆ తర్వాత కంపెనీకి చెందిన మరో ఉద్యోగితోనూ అఫైర్ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో సంస్థ సీఈఓ పదవి నుంచి ఆయనను తప్పించింది. దీంతో స్టాక్ కుదేలవుతూనే ఉంది. ఇటీవల క్యూ3 ఫలితాలు కూడా మెప్పించలేకపోయాయి.ఇప్పుడు శుక్రవారం సెషన్‌లో యూఎస్ స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడం, ఇదే సమయంలో ఎన్విడియా అకౌంటింగ్ విధానాలపై అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ విచారణ జరుపుతుందన్న రిపోర్ట్స్ బయటికి రావడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింది. మాజీ సీఈఓ జెన్సన్ హువాంగ్‌కు చైనా గూఢచారిగా అనుమానిస్తున్న మహిళతో సంబంధాల వల్ల అధునాతన చిప్స్ లేదా రహస్య సమాచారం చైనాకు చేరిందా అన్న అంశంపై కాలిఫోర్నియా అటార్నీ జనరల్ నవంబర్ 19న సమన్లు జారీ చేశారు. ఇది కూడా షేర్లపై ఒత్తిడిని పెంచింది.=ముఽ శ్రీశ్రీశ్రీ: భారతదేశ చరిత్రలోనే తొలిసారి ఇలా.. ఒక్క నెలలోనే రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులు.. విదేశీ ఇన్వెస్టర్ల అండ!ఈ నేపథ్య

ధోనీ రిటైర్మెంట్ నిర్ణయం నన్ను ఆశ్చర్యపరిచింది: జహీర్ ఖాన్



ఐపీఎల్ ఆటగాడిగా టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ శకం ముగిసింది. ఇటీవలే క్రికెటర్‌గా ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఐదు సార్లు టైటిల్స్ గెలవడంలో ధోని కీలక పాత్ర పోషించాడు. మరో సీజన్‌లో కూడా ప్రేక్షకులను అలరిస్తాడని భావిస్తున్న తరుణంలో వీడ్కోలు చెబుతూ అందరినీ విస్మయానికి గురి చేశాడు. మాజీ క్రికెటర్లు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ధోని నిర్ణయంపై తాజాగా చెన్నై సూపర్ కింగ్స్ హెడ్ కోచ్ జహీర్ ఖాన్ స్పందించాడు. ధోనీ రిటైర్మెంట్ నిర్ణయం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని తెలిపాడు.సీఎస్కే యూట్యూబ్ ఛానల్‌లో జహీర్ ఖాన్ మాట్లాడుతూ.. 'ఐపీఎల్ 2027 సీజన్ ఈ సైకిల్‌లో చివరిది కావడంతో ధోనీ ఆట నుంచి తప్పుకుంటారని నేను ఊహించలేదు. నా మనసులో ఆ ఆలోచనే లేదు. కానీ ఎంఎస్.. ఏం చేయాలి, ఎప్పుడు చేయాలనేది కచ్చితంగా తెలుసుకుని నిర్ణయం తీసుకుంటారు. ఎటువంటి హంగామా లేకుండా చాలా సహజంగా, సున్నితంగా తన నిర్ణయాన్ని చెప్పారు' అని జహీర్ పేర్కొన్నాడు.'ప్రతి ఏటా ధోని మైదానంలో ఆడుతూ కనిపిస్తారని ఆశిస్తాం. ఈసారి మాత్రం క్రికెటర్‌గా కాకుండా మెంటర్‌గా కొత్త అవతారంలో కనిపించనున్నారు. అందుకే ధోని నిర్ణయం విషయంలో నాకు మిశ్రమ భావోద్వేగాలు ఉన్నాయి. మెంటర్‌గా నా భారాన్ని పంచుకుంటూ, సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తారన్న ఆనందం ఒకవైపు.. అతడు తీసుకున్న నిర్ణయం పట్ల భావోద్వేగం మరోవైపు ఉన్నాయి. అలానే సీఎస్కే బాధ్యతల విషయంలో సిద్ధమవుతోంది.

మళ్లీ తగ్గిన బంగారం ధరలు.. ఈ రోజు ఎలా ఉన్నాయంటే..



బంగారం ధరలు క్రమంగా తగ్గుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో విలువైన లోహాల ధరలు పడిపోతున్నాయి. ఇప్పటికే భారీగా దిగి వచ్చిన బంగారం ధరలు ఈ రోజు (శనివారం) కూడా తగ్గాయి. దేశీయ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.490 తగ్గగా.. 22 క్యారెట్ల బంగారంపై రూ.450 మేర ధర తగ్గింది. దీంతో కొనుగోలుదారులకు భారీ ఊరట లభించినట్లయింది గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం పది గంటల సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.490 తగ్గి రూ.1,25,080కు చేరింది అలాగే ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.450 తగ్గి రూ.1,14,650 వద్దకు దిగివచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.1.75 లక్షలు ఉంది.

నార్త్ అమెరికాలో విశ్వక్ సేన్ క్రేజీ గ్యాంగ్ ర్యాంపేజ్.. 'ఈఎన్ఈ రిపీట్' 2 రోజుల కలెక్షన్స్ ఎంతంటే?



తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం వెంకటేష్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఈఎన్ఈ రిపీట్'. నవంబర్ 19న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. తొలిరోజే రూ.15 కోట్లకు పైగా రాబట్టి మొదటి పార్ట్ లైఫ్ టైమ్ కలెక్షన్స్‌ను అధిగమించింది. నార్త్ అమెరికాలో 800k డాలర్లు దాటి 1 మిలియన్ మార్క్ దిశగా దూసుకెళ్తోంది. రెండు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ఎన్ని కోట్ల గ్రాస్ సాధించిందంటే...నార్త్ అమెరికాలో క్రేజీ గ్యాంగ్ ర్యాంపేజ్.. 'ఈఎన్ఈ రిపీట్' రెండు రోజుల కలెక్షన్స్ ఎంతంటే?

తరుణ్ భాస్కర్ దాస్యం దర్శకత్వంలో వచ్చిన లేటెస్ట్ మూవీ 'ఈఎన్ఈ రిపీట్'. 2018లో కల్ట్ యూత్ ఫుల్ మూవీగా నిలిచిన 'ఈ నగరానికి ఏమైంది' సినిమాకు సీక్వెల్ ఇది. ఇందులో విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి ప్రధాన పాత్రలు పోషించారు. నవంబర్ 19న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజైన ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. కలెక్షన్స్ కూడా బాగానే వచ్చాయి. రెండు రోజుల వసూళ్ల వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

'ఈఎన్ఈ రిపీట్' మూవీ మొదటి రోజు రూ.15 కోట్లకి పైగా గ్రాస్ని రాబట్టి, 'ఈ నగరానికి ఏమైంది' లైఫ్ టైం వసూళ్లని కేవలం ఒక్క రోజులోనే క్రాస్ చేసింది. రెండు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 23.12 కోట్ల కలెక్షన్స్ సాధించినట్లు మేకర్స్ వెల్లడించారు. నార్త్ అమెరికాలోనే 800k డాలర్లకు పైగా రాబట్టి, 1 మిలియన్ డాలర్ మార్క్ దిశగా పయనిస్తోందని తెలిపారు. అన్ని ఏరియాలో రెండో రోజు కంటే మూడో రోజు ఫుట్ ఫాల్స్ ఎక్కువ ఉన్నట్లు పేర్కొన్నారు. పబ్లిక్ డిమాండ్ మేరకు అదనపు షోలు కూడా యాడ్ చేస్తున్నారు.ఈ వారం 'ఈఎన్ఈ రిపీట్' మూవీతో పాటుగా దుల్కర్ సల్మాన్ 'ఆకాశంలో ఒక తార', ధనుష్ - మమ్ముట్టి 'ఓం' వంటి క్రేజీ చిత్రాలు థియేటర్లలోకి వచ్చాయి. బాక్సాఫీస్ దగ్గర గట్టి పోటీ ఉన్నప్పటికీ, 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ ఇంత మంచి నంబర్స్ నమోదు చేయడం విశేషం. అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే, ఆదివారం కూడా భారీ కలెక్షన్స్ వస్తాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

సమంతకు మగబిడ్డ.. 12 ఏళ్ల క్రితమే యాంకర్ ప్రదీప్ షోలో జోస్యం..



నటి సమంత రూత్ ప్రభు, దర్శకుడు రాజ్ నిడిమోరు దంపతులు నవంబర్ 19న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. పుట్టిన వెంటనే బాబుకు 'దేవ్ నిడిమోరు' అని పేరు కూడా పెట్టారు. ఈ నేపథ్యంలో 12 ఏళ్ల కిందట యాంకర్ ప్రదీప్ నిర్వహించిన టాక్ షో వీడియో వైరల్ అవుతోంది. అందులో ఓ జ్యోతిష్యుడు సమంతకు తొలి సంతానంగా కొడుకు పుడతాడని జోస్యం చెప్పారు. 12 ఏళ్ల క్రితం చెప్పిన జోస్యం నిజమైందని అభిమానులు పాత వీడియోని నెట్టింట షేర్ చేస్తున్నారు. సౌత్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. నవంబర్ 19న తనకు కుమారుడు పుట్టినట్లు ఆమె సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. బాబుకు 'దేవ్ నిడిమోరు' అనే పేరు పెట్టినట్లు తెలిపారు. అయితే సామ్ కు మొదట కొడుకే పుడతాడని 12 ఏళ్ల క్రితమే జోస్యం చెప్పబడింది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.యాంకర్ ప్రదీప్ మాచిరాజు గతంలో 'కొంచం టచ్ లో ఉంటే చెప్తా' అనే సెలబ్రిటీ టాక్ షో హోస్ట్ చేశారు. దీనికి సమంత గెస్టుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఓ జ్యోతిష్యుడ్ని పిలిపించి సామ్ కు జాతకం చెప్పించారు. సమంత సంతాన రేఖను బట్టి ఆమెకు ఇద్దరు పిల్లలు కలుగుతారని, తొలి సంతానంగా కొడుకు పుడతారని చెబుతారు. 2014లో ఆ జ్యోతిష్యుడు చెప్పినట్టుగానే సామ్ కు మగబిడ్డ జన్మించడంతో, ఆ పాత వీడియో క్లిప్పింగ్ ని ఇప్పుడు వైరల్ చేస్తున్నారు.

అక్కినేని నాగ చైతన్యతో విడిపోయిన తర్వాత, 2025 డిసెంబర్ 1న దర్శకుడు రాజ్ నిడిమోరును సమంత పెళ్లి చేసుకున్నారు. ఏడాది తిరక్కుండానే పండంటి మగబిడ్డకు స్వాగతం పలికారు. 'మా ఇంటి బంగారం' మూవీ సెట్స్ పై ఉన్నప్పుడు గర్భం దాల్చిన సామ్.. సినిమా రిలీజైన తర్వాత ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. బేబీ బంప్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వచ్చారు. సీమంతం విశేషాలను పంచుకున్నారు. 9 నెలల గర్భిణీగా వర్క్ అవుట్ చేసిన వీడియోలను పోస్ట్ చేశారు. డెలివరీకి రెండు రోజుల క్రితం కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ నిర్వహించినట్లు తెలిపారు.

'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాకు ఏడాది.. దర్శక నిర్మాత వేణు ఊడుగుల ఎమోషనల్!



తెలుగు సినీ చరిత్రలో వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కి, ప్రేక్షకుల గుండెలను బరువెక్కించిన అద్భుతమైన గ్రామీణ ప్రేమకావ్యం 'రాజు వెడ్స్ రాంబాయి' విడుదలై నేటితో (నవంబర్ 21) సరిగ్గా ఏడాది పూర్తి చేసుకుంది. అయితే ఈ మైలురాయిని పురస్కరించుకుని, ఈ చిత్రానికి సమర్పకుడిగా, నిర్మాతగా వ్యవహరించిన ప్రముఖ దర్శకుడు వేణు ఊడుగుల సోషల్ మీడియా వేదికగా ఎమెషనల్ అయ్యాడు.సాధారణంగా ఏ సినిమాకైనా తెరపై కనిపించే ఒక కథ ఉంటుందని, కానీ చాలా అరుదుగా కొన్ని చిత్రాలకు మాత్రమే తెరవెనుక కూడా అంతకుమించిన మరో కథ ఉంటుందని వేణు ఊడుగుల అభిప్రాయపడ్డారు. తన జీవితంలో 'రాజు వెడ్స్ రాంబాయి' అలాంటి ఒక ప్రత్యేకమైన అనుభూతి అని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా ఏడాది క్రితం థియేటర్లలో అడుగుపెట్టిన ఈ చిత్రం తనకు జీవితాంతం గుర్తుండిపోయే ఎన్నో అనుభవాలను, మధురమైన జ్ఞాపకాలను అందించిందని ఆయన ఎమోషనల్ అయ్యారు. ఈ అద్భుతమైన ప్రయాణం సాధ్యం కావడానికి ప్రధాన కారణమైన ఈటీవీ విన్‌సంస్థకు, అలాగే ఈ సినిమా కోసం అహర్నిశలు శ్రమించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, చిత్రబృందంలోని ప్రతి ఒక్కరికీ ఆయన పేరుపేరునా ప్రేమతో కృతజ్ఞతలు తెలియజేశారు.దర్శకుడు సాయిలు కంపాటి తన తొలి ప్రయత్నంలోనే అత్యంత సహజంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దిన విధానం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 2010 నాటి వరంగల్-ఖమ్మం సరిహద్దు ప్రాంతాల్లోని ఒక మారుమూల పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ హృదయ విదారక ప్రేమకథలో అఖిల్ రాజ్ ఉద్దెమరి, తేజస్వి రావు, చైతు జొన్నలగడ్డ తమ అద్భుత నటనతో పాత్రలకు ప్రాణం పోశారు. గతేడాది నవంబర్ 21న బన్నీ వాస్ వర్క్స్, వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థల ద్వారా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడమే కాకుండా, 2025 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్'లో ఉత్తమ చిత్రంగా (దీవర్ ఖీమ్ బతీవ ఖీఅశ్రీఎ) నిలిచి చరిత్ర సృష్టించింది. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమైన అనంతరం ఈటీవీ విన్ ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతూ డిజిటల్ ప్రేక్షకుల నుండి కూడా విశేష ఆదరణను సొంతం చేసుకుంది.

తెలుగు ప్రేక్షకుల ముందుకు 'ఫూలే'.. నవంబర్ 27న గ్రాండ్ రిలీజ్!



సామాజిక సంస్కరణల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయులు జ్యోతిరావ్ ఫూలే, సావిత్రిబాయి ఫూలే జీవిత పోరాటం ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'ఫూలే'. సమాజంలో నెలకొన్న కులవివక్ష, అసమానతలు, మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఫూలే దంపతుల స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ఈ సినిమాలో ఆవిష్కరించారు. ప్రముఖ దర్శకుడు అనంత్ మహదేవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సుపదా క్రియేషన్స్ బ్యానర్‌పై డా. పొన్నం రవిచంద్ర నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తెలుగు డబ్బింగ్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా వీక్షించింది. ఇక సినిమా వీక్షించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కులవివక్ష నిర్మూలన, మహిళా విద్య కోసం ఫూలే దంపతులు చేసిన పోరాటం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వారి సామాజిక సేవ, జీవిత ఆశయాలు నేటి సమాజానికి అత్యంత అవసరమైన సందేశాన్ని అందిస్తాయని అభిప్రాయపడ్డారు. 'ఫూలే' కేవలం ఒక సినిమా మాత్రమే కాదని, సమాజంలో మార్పు కోసం పోరాడిన ఇద్దరు మహనీయుల జీవితాలను, వారు ఎదుర్కొన్న అడ్డంకులను కళ్లకు కట్టే ఒక చారిత్రాత్మక కథనమని చిత్ర బృందం పేర్కొంది.

గోగులు గోగులు గోపాలకృష్ణుడు సేలి'.. ఆకట్టుకుంటున్న 'ఇడుపుకాయితం' పెళ్లి సాంగ్



విభిన్న పాత్రలతో ప్రేక్షకులను మెప్పించే ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇడుపు కాయితం'. జానపద పాటలతో గుర్తింపు పొందిన నాగదుర్గ ఈ చిత్రంలో కథానాయికగా కనిపించనున్నారు. యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి తెరకెక్కిస్తున్న ఈ ఎంటర్‌టైనింగ్ ఫ్యామిలీ డ్రామాను బన్నీవాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బన్నీవాస్, తబిత సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా చిత్రబృందం తాజాగా 'గోగులు గోగులు..' అనే లిరికల్ పాటను విడుదల చేసింది.శ్రీనివాస్ పాత్రలో ప్రియదర్శి, శ్రీలత పాత్రలో నాగదుర్గల పెళ్లి వేడుక నేపథ్యంలో ఈ పాటను రూపొందించారు. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి ఆకట్టుకునే బాణీ సమకూర్చగా, కొంగరి కృష్ణ సాహిత్యం అందించారు. అభిక్య తనికెళ్ల, తరుణి, రచిత రాయప్రోలు, జయశ్రీ పల్లెం, స్నిగ్ధ శర్మ కలిసి ఈ గీతాన్ని ఆలపించారు. 'గోగులు గోగులు గోపాలకృష్ణుడు సేలి, గోగులు గోగులు గోపాలకృష్ణుడు సేలి, గోగులు గోగులు గోపాలకృష్ణుడు ఆనంద బాలుడు నందకుమారుడు, రమ్మనరే రమ్మనరే నలుగుకు నా ముద్ద గోపాలకృష్ణున్ని, రమ్మనరే నలుగుకు నా ముద్ద గోపాల కృష్ణుని...' అంటూ సాగే ఈ పాట వేడుక వాతావరణాన్ని చక్కగా ప్రతిబింబిస్తోంది.

ఈ చిత్రంలో ప్రియదర్శి, నాగదుర్గలతో పాటు శివజ్యోతి (తీన్మార్ సావిత్రి), సుజాత (జోర్దార్), చంద్రవ్వ, మౌనిక రెడ్డి, రచ్చరవి, బిత్తిరి సత్తి, అభయ్ బేతిగంటి, మైమ్ మధు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాంకేతిక విభాగంలో ఎంఎన్ బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, శ్రీధర్ సొంపల్లి ఎడిటింగ్, ఆశిష్ తేజ ఆర్ట్ డైరెక్షన్, అశ్వత్ నిర్వహిస్తున్నారు.

శేఖర్ మాస్టర్, రాహుల్ సిప్లిగంజ్ చేతుల మీదుగా 'నువ్వు రమ్మంటే' ఫోక్ సాంగ్ విడుదల!



ఆయాతి క్రియేషన్స్ పతాకంపై ధీ అభి, నైనిక అనసురు, 'రాను బొంబాయికి రాను' ఫేమ్ లిఖిత ప్రధాన పాత్రల్లో నటించిన పాట 'నువ్వు రమ్మంటే'. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ ఈ పాటకు కొరియోగ్రఫీ అందించడం విశేషం. సంధ్యా శ్రీధర్ కంతేటి నిర్మించిన ఈ పాటకు కుమార్. జి. దర్శకత్వం వహించగా, కల్యాణ్ కీస్ సంగీతం సమకూర్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ పాట విడుదల వేడుకకు ప్రముఖ కొరియోగ్రాఫర్లు శేఖర్ మాస్టర్, భాను మాస్టర్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, రామ్ రాథోడ్ ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు.ఈ కార్యక్రమంలో గాయకుడు రామ్ రాథోడ్ మాట్లాడుతూ.. ఈ పాట లాంచ్‌కు అతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందని, గణేష్ మాస్టర్, శేఖర్ మాస్టర్, భాను మాస్టర్‌లతో వేదిక పంచుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. రాహుల్ సిప్లిగంజ్ స్ఫూర్తితోనే తాను ఫోక్ సాంగ్స్ చేయడం మొదలుపెట్టానని, ఈ పాట పెద్ద హిట్ కావాలని ఆకాంక్షించారు. నిర్మాత సంధ్యా శ్రీధర్ కంతేటి మాట్లాడుతూ.. తాను పవన్ కల్యాణ్ అభిమానినని, ఆయన సినిమాల్లోని ఫోక్ సాంగ్స్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. అలాంటి పాట చేయాలనుకున్నప్పుడు బ్యానర్ పెట్టడం, ప్రొడక్షన్ విషయాలపై తనకు అవగాహన లేకపోయినా, గణేష్ మాస్టర్, లిఖిత సహకారంతో అన్నీ చక్కగా కుదిరాయని, ఈ పాట తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు.నటి లిఖిత మాట్లాడుతూ.. 'నువ్వు రమ్మంటే' పాటలో నటించే అవకాశం రావడం ఆనందంగా ఉందని, గణేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారని తెలిసిన వెంటనే అంగీకరించానని, ప్రేక్షకులు ఈ పాటను ఆదరించాలని కోరారు. హీరో ధీ అభి మాట్లాడుతూ.. తనకు ఇది మొదటి ఫోక్ సాంగ్ అని, తన అభిమాన కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, రాహుల్ సిప్లిగంజ్ అతిథులుగా రావడం సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది స్టార్ హీరోలకు కొరియోగ్రఫీ చేసిన గణేష్ మాస్టర్ తన పాటకు కొరియోగ్రాఫ్ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ పాట అందరికీ తప్పకుండా నచ్చుతుందని చెప్పారు. గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇండిపెండెంట్ మ్యూజిక్‌కు మంచి ఆదరణ లభిస్తోందని, ఈ పాట చాలా బాగుందని, కల్యాణ్ కీస్ చక్కని సంగీతం అందించారని ప్రశంసించారు. పాట కాన్సెప్ట్ క్రెడిట్ గణేష్ మాస్టర్‌కే దక్కుతుందని, ఈ పాట బృందంలోని అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు. భాను మాస్టర్ మాట్లాడుతూ.. తన గురువు గణేష్ మాస్టర్ తనను అతిథిగా పిలవడం సంతోషంగా ఉందని, భాకాంక్షలు తెలిపారు.

కూతురితో సరదాగా .. ఎమోషనల్ పోస్ట్ షేర్ చేసిన అల్లు అర్జున్!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన సినిమాలతోనే కాకుండా కుటుంబానికి సంబంధించిన మధురమైన క్షణాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ముఖ్యంగా తన పిల్లలతో కలిసి గడిపే సమయానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అభిమానులను ఆనందపరుస్తుంటారు. తాజాగా తన గారాల పట్టి అల్లు అర్హా పుట్టినరోజు సందర్భంగా అల్లు అర్జున్ చేసిన ఓ ప్రత్యేక పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నేడు అల్లు అర్హా పుట్టినరోజు కావడంతో బన్నీ తన కుమార్తెకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు అర్హాతో కలిసి ఉన్న ఓ అందమైన ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఈ ఫొటోకు అదిరిపోయే క్యాప్షన్ కూడా జోడించారు.నా జీవితంలోని ఆనందానికి పుట్టినరోజు శు భాకాంక్షలు" అంటూ హ్యాష్‌ట్యాగ్‌తో తన ప్రేమను వ్యక్తం చేశారు. తండ్రిగా తన కుమార్తెపై ఉన్న ప్రేమను ఈ చిన్న మాటల్లో ఎంతో అందంగా తెలియజేశారు. ఈ పోస్ట్ షేర్ చేసిన కొద్ది సమయంలోనే అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. ఇప్పటికే ఈ ఫొటోకు 3 లక్షలకు పైగా లైక్స్ వచ్చాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు అల్లు అర్హాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

అల్లు అర్జున్‌కు సంబంధించిన ఈ ఫ్యామిలీ పోస్ట్ అభిమానులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. తెరపై స్టైలిష్ స్టార్‌గా, మాస్ హీరోగా కనిపించే బన్నీ.. వ్యక్తిగత జీవితంలో తన పిల్లలతో ఎంతో ప్రేమగా ఉండే తండ్రిగా కనిపించడం అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తోంది. ఇక అల్లు అర్జున్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ఫాంటసీ యాక్షన్ చిత్రం 'రాకా'లో నటిస్తున్నారు. ఈ సినిమాలో దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తోంది. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. దీంతో పాటు దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కూడా అల్లు అర్జున్ ఓ సినిమా చేయాల్సి ఉంది. ఇలా వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న బన్నీ.. మరోవైపు కుటుంబానికి కూడా తగినం ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

అనిరుధ్ - కావ్య వెడ్డింగ్ రిసెప్షన్.. సన్ గ్రూప్ ఉద్యోగులకు గిఫ్టుగా గోల్డ్ లింగ్స్



అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్యా మారన్ ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టగా, నేడు (నవంబర్ 21) చెన్నైలో వీరి రిసెప్షన్ జరగనుంది. ఈ సందర్భంగా కావ్య తమ సన్ గ్రూప్ ఉద్యోగులకు బంగారు ఉంగరాలు, గోల్డ్ కాయిన్స్, చాక్లెట్లతో కూడిన గిఫ్ట్ బాక్సులను పెళ్లి కానుకగా అందించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనికి సంబంధించిన ఇన్విటేషన్ కార్డులో కావ్య పేరు అని ముద్రించడం గమనార్హం.స్టార్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్యా మారన్ ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈరోజు (నవంబర్ 21) చెన్నైలో వీరి వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. మరోవైపు కావ్యా తన పెళ్లి సందర్భంగా తమ కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు ఖరీదైన బహుమతులు ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.సన్ గ్రూప్ ఎంప్లాయీస్ కి బంగారు ఉంగరాలు, గోల్డ్ కాయిన్స్ కావ్య మారన్ పెళ్లి కానుకగా అందించినట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. అందులో ఉద్యోగులు స్పెషల్ గిఫ్ట్ బాక్సులు అందుకున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అనిరుధ్ - కావ్య వెడ్డింగ్ కార్డుతో పాటు చాక్లెట్లు, గోల్డ్ రింగ్ కూడా ఉన్నాయి. తమకు బంగారు నాణేలు ఇస్తారని భావించామని, కానీ బంగారు ఉంగరం ఇవ్వడంతో ఆశ్చర్యపోయామని ఓ ఉద్యోగి వీడియోలో పేర్కొన్నారు.

ప్రజాబలం

ఆదివారం, నవంబర్ 22, 2026

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

- కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి ప్రభుత్వం అండ
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 21ములుగు: శనివారం ములుగు మండలం ఇంచెర్ల గ్రామంలోని రైతువేదికలో మంత్రి దనసరి అనసూయ సీతక్క ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఎవరికి ఎప్పుడు ఏ రూపంలో మరణం సంభవిస్తుందో తెలియదని, కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడకుండా రూ.5 లక్షల బీమా భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.సాధారణంగా కొన్ని బీమా పథకాలు ఏడాది లేదా రెండేళ్ల కాలపరిమితికి మాత్రమే వర్తిస్తాయని, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం మాత్రం దీర్ఘకాలిక భరోసా కల్పించే ఉద్దేశంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారిలో ప్రతి కుటుంబం నుంచి ఒకరి పేరును నమోదు చేసుకోవచ్చని, నామినీ వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం ఏదైనా పథకం నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందుతుందని వివరించారు.ఇప్పటికే ఇతర బీమా పథకాల్లో ఉన్నవారు కూడా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, ప్రస్తుతం పొందుతున్న బీమా ప్రయోజనాలు యథావిధిగా కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షల బీమా సౌకర్యం ఇప్పటికే ఉందని, ఆ ప్రయోజనాలు కూడా కొనసాగుతాయని తెలిపారు.

ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. గ్రామస్థాయిలోనే నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, సమయం తెలియలేదనే కారణంతో ఎవరూ పథకానికి దూరం కావద్దన్నారు. మరిన్ని వివరాల కోసం సమీపంలోని ఎంపీడీవో కార్యాలయం, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. పథకంలో తొలి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను చేపట్టి, నమోదు పత్రాలను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, సీపీఓ, సర్పంచులు , సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

మీరు ఇచ్చిన సమాచారాన్ని పత్రికా ప్రకటన రూపంలో, వార్తా శైలిలో సవరించాను



- అక్రమ తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు: డీఎస్పీ సైదా హెచ్చరిక
- గణేష్పూర్ గ్రామంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

జహీరాబాద్, నవంబర్ 21 ప్రజాబలం ప్రతినిధి: న్యాల్కల్ మండలంలోని గణేష్పూర్ గ్రామంలో తరచూ అక్రమ తవ్వకాలు చేపడుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారనే నిమ్జ్ అధికారుల ఫిర్యాదు మేరకు శనివారం ఉదయం పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ సైదా ఆధ్వర్యంలో జహీరాబాద్ రూరల్ సీఐ నరసింహులు, హద్నూర్ ఎస్ఐ సుజీత్ మరియు పోలీసు సిబ్బంది గణేష్పూర్ గ్రామాన్ని సందర్శించి తనిఖీలు చేపట్టారు.

అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారని అనుమానిస్తున్న వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సైదా మాట్లాడుతూ, చట్టవిరుద్ధమైన తవ్వకాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.

వైభవంగా 11వ రోజు సామూహిక కార్తీక దీపోత్సవం





వేములవాడ ప్రజాబలం ప్రతినిధి (నవంబర్ -) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా 11వ రోజు కార్యక్రమాన్ని ఆలయ ఈవో ఎల్. రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.నవంబర్ 10 నుంచి డిసెంబర్ 8 వరకు నిర్వహించనున్న కార్తీక మాస ఉత్సవాల్లో ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు సుహాసినుల ఆధ్వర్యంలో సామూహిక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ దీపోత్సవంలో మహిళా భక్తులు, శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులకు ఆలయ అర్చకులు, అధికారులు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, వాయనం, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు నూగురి నరేందర్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

పట్లూర్ బాలుర వసతి గృహంలో ఎఫ్ ఆర్ ఏ ఎస్ విద్యార్థుల ముఖ గుర్తింపు ప్రక్రియ నమోదు



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాబలం) మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా: పట్లూర్ బాలుర వసతి గృహంలో విద్యార్థుల ముఖ గుర్తింపు ప్రక్రియ నమోదు చేయడం జరుగుతుందని బాలుర వసతి గృహ అధికారి తుల్జారాం గౌడ్ తెలిపారు వసతి గృహంలో ఉన్న ప్రతి విద్యార్థి ఉదయం ఆన్లైన్ ద్వారా విద్యార్థుల ముఖ గుర్తింపు ఫోటో అప్లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు విద్యార్థులందరూ పూర్తి సమయం వసతి గృహంలో ఉండాలని తెలిపారు ఉదయం స్కూలుకు వెళ్లి రాగానే సాయంత్రం విద్యార్థులకు ట్యూషన్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు స్లో లెర్నర్స్ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికే అవసరమైన మెథడ్స్ అందించి విద్యార్థులందరూ కూడా ఏ గ్రేడ్ లోకి వచ్చేలాగా స్పెషల్ క్లాస్ మాస్టర్స్ జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు లాస్ట్ ఇయర్ లాగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు చక్కటి విద్యను అందించి 100% టెన్త్ క్లాస్ రిజల్ట్ వచ్చేలా మా వంతు కృషి చేస్తామని హాస్టల్ అధికారి తుల్జారాం గౌడ్ తెలిపారు విద్యార్థుల నమోదు కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘం అధ్యక్షులు వసతి గృహ అధికారి తుల్జారాం గౌడ్, వాడెన్ శ్రీనివాస్, సిబ్బంది విద్యార్థులు నమోదు ప్రక్రియలో పాల్గొన్నట్లు తెలిపారు

అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

- కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు
- ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సహకారం

ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 21: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు శ్రీకారం చుట్టారు. ఇందిరమ్మ ఇంటి పట్టా పొందిన రాయల సులోచన నూతనంగా నిర్మించుకోనున్న ఇంటికి వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ముగ్గుపోసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా సహకారంతో వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. 20వ వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం పట్ల లబ్ధిదారు రాయల సులోచన ఆనందం వ్యక్తం చేస్తూ, ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉండ్రు శ్యాంబాబు,వార్డు నాయకులు పువ్వాళ్ల రాము, హుస్సేన్, నవీన్, ఖాజా, వెంకటేశ్వర్లు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ లాల్ మియా, సాయి శిరీష తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ ను కలిసిన ఎస్.సుభాష్ కుమార్



హైద్రాబాద్ నవంబర్ 21:(ప్రజా బలం ప్రతినిధి) : జాతీయ సఫాయి కర్మచారి కమిషన్, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, సభ్యులు కరమ్ సింగ్ కర్మ తెలంగాణ రాష్ట్రంలో పర్యటన సందర్భంగా వాల్మీకి సఫాయి కర్మచారి సంఘ్ నాయకులు,సామాజిక సేవకులు ఎస్.సుభాష్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో సఫాయి కర్మచారుల సమస్యలపై కలిసి వినతి ప్రెరం సమర్పించారు.ఈ సందర్భంగా

వివిధ ప్రభుత్వ శాఖలు మరియు బ్యాంకుల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలను తెలుసుకుంటున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తాంజని హామీ ఇచ్చారు.

కాయ కొట్టాక కొబ్బరి నీళ్లు ఎంతసేపటిలోపు తాగాలి? ఎక్కువసేపు నిల్వ ఉండాలంటే పాటించాల్సిన చిట్కాలు!

కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పానీయం. ఇందులో సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్లు, పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. కొబ్బరి నీళ్లు తాగితే శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడే కాదు.. ఏ సీజన్‌లోనైనా కొబ్బరి నీళ్లు తాగడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అయితే, ఒకసారి కొబ్బరికాయను కొట్టిన తర్వాత ఆ నీళ్ల తాజాదనం ఎప్పటికీ అలాగే ఉండదు. గాలి తగలడం, ఉష్ణోగ్రతల మార్పు వల్ల అవి త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. అసలు కొబ్బరి నీళ్లు ఎంతసేపటి వరకు సురక్షితంగా ఉంటాయి? వాటిని నిల్వ చేసే సరైన పద్ధతులు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.అప్పుడే కొట్టిన కొబ్బరికాయ నుంచి తీసిన నీళ్లను వెంటనే తాగేయడం అన్నింటికంటే మంచిది. కాయ కొట్టిన తర్వాత గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితే.. ముఖ్యంగా వేడి వాతావరణంలో కేవలం 2 నుంచి 4 గంటల్లోనే అవి తమ తాజాదనాన్ని కోల్పోవడం ప్రారంభిస్తాయి. కాయ కొట్టిన ఎంత త్వరగా తాగితే వాటి అసలైన రుచి, పోషక విలువలు అంత బాగా శరీరానికి అందుతాయి.అవును, కొబ్బరి నీళ్లను ఫ్రిజ్‌లో ఉంచొచ్చు. కానీ కాయ కొట్టాక మరీ ఎక్కువ సేపు బయట ఉంచకూడదు. నీళ్లను తీసిన వెంటనే శుభ్రమైన, గాలి చొరబడని డబ్బా లేదా గాజు సీసాలో పోసి ఫ్రిజ్‌లో పెట్టాలి. ఇలా చేస్తే అవి ఫ్రిజ్‌లో 24 నుంచి 48 గంటల వరకు తాజాగా ఉంటాయి. అయితే, మంచి రుచి మరియు పూర్తి పోషకాలు కావాలంటే 24 గంటల్లోపే తాగేయడం ఉత్తమం.గాలి చొరబడని కంటైనర్: ఎప్పుడూ శుభ్రంగా కడిగి, తడి లేకుండా తుడిచిన ఎయిర్‌టైట్ గాజు సీసా లేదా ఫుడ్-గ్రేడ్ డబ్బాను మాత్రమే వాడాలి.



వెంటనే ఫ్రిజ్‌లో పెట్టండి: కాయ నుంచి నీళ్లు తీసిన వెంటనే ఆలస్యం చేయకుండా రిఫ్రిజిరేటర్‌లో పెట్టండి.

వేడి, ఎండకు దూరంగా: కొబ్బరి నీళ్లు ఉన్న పాత్రను స్టవ్ దగ్గర, వేడి ప్రదేశాల్లో లేదా నేరుగా ఎండ తగిలే చోట అస్సలు ఉంచకూడదు.పదేపదే మూత తీయకండి: ఫ్రిజ్‌లో పెట్టిన బాటిల్ మూతను అవసరమైతే తప్ప మాటిమాటికీ తీయకూడదు. దీనివల్ల బయటి గాలి, బ్యాక్టీరియా లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది.తాగే ముందు పరీక్షించండి: నిల్వ ఉంచిన కొబ్బరి నీళ్లను తాగే ముందు తప్పనిసరిగా వాటి వాసన, రుచిని ఒకసారి చెక్ చేసుకోవాలి.కొబ్బరి నీళ్లను మరికొన్ని రోజులు లేదా వారాల పాటు నిల్వఉపయోగించవచ్చు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 196 మందికి రూ.6.30 లక్షల జరిమానా



వేములవాడ ప్రజాబలం ప్రతినిధి (నవంబర్-21): మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ హెచ్చరించారు. పట్టణ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 196 మందిని కోర్టులో హాజరు పరచగా, మేజిస్ట్రేట్ మేఘన మొత్తం రూ.6 ,30,000 జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమా ద బాధితులకు సకాలంలో వైద్యం అందించేందుకు పీఎం రహత్, రాహ్-వీర్ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

24 ఎకరాల్లో “ఆంధ్ర మండపం”.. విశాఖ రూపురేఖలు మార్చే ఈ భారీ కన్వెన్షన్ సెంటర్ ప్రత్యేకతలివే..!



విశాఖపట్నం:విశాఖపట్నంలో సకల సదుపాయాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా “ఆంధ్ర మండపం” కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ ప్రమాణాలతో సదస్సులు, ప్రదర్శనలు, విలాసవంతమైన బస వంటి అన్ని వసతులు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఈ కన్వెన్షన్ సెంటర్ మాస్టర్ ప్లాన్‌ను రెడీ చేశారు. మొదటగా సుమారు 3.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఏక కాలంలో ఐదు వేల మంది కూర్చునే సామర్థ్యంతో ప్రధాన ఆడిటోరియాన్ని నిర్మించడం జరుగుతుంది.సిటీ పరిధిలోని కాపులుప్పాడ కొండ పైభాగంలో... సముద్ర మట్టానికి 120 మీటర్ల ఎత్తులో 24 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఈ మెగా ప్రాజెక్టును నిర్మించేందుకు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ) విధానంలో నిర్మాణ సంస్థల నుంచి బిడ్‌లను ఆహ్వానించడం జరిగింది. అధికారులు ఏడు విభిన్న ఆప్షన్లతో ఆకర్షణీయమైన త్రీడీ నమూనాలను కూడా రూపొందించారు.ఒకే ప్రాంగణంలో సకల సదుపాయాలు...ఇది ఒక సాధారణ కన్వెన్షన్ సెంటర్‌గా కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో సదస్సులు, ప్రదర్శనలు, విలాసవంతమైన బస వంటి అన్ని వసతులు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఈ మాస్టర్ ప్లాన్‌ను రెడీ చేశారు. మొదటగా సుమారు 3.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఏక కాలంలో ఐదు వేల మంది కూర్చునే సామర్థ్యంతో ప్రధాన ఆడిటోరియాన్ని నిర్మించడం జరుగుతుంది. ఇందులో అత్యాధునిక ఆడియో-విజువల్ టెక్నాలజీ, అద్భుతమైన ఇంటీరియర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ప్రత్యేక ఎగ్జిబిషన్ హాల్...1.50 లక్షల చదరపు అడుగుల్లో ప్రత్యేక ఎగ్జిబిషన్ హాల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా విదేశీ ప్రతినిధులు, ప్రముఖులు ఉండేందుకు వీలుగా 2.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 250కి పైగా గదులతో కూడిన విలాసవంతమైన 4 స్టార్ హోటల్‌ను నిర్మించనున్నారు. ప్రాంగణం వెలుపల ఉన్న 6.8 ఎకరాల స్థలంలో అందమైన పూల తోటలు, ఆకట్టుకునే వాటర్ ఫౌంటెన్లను ఏర్పాటు చేయనున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాఖండాలతో పాటు, అతిథులు సముద్రపు అందాలను తనివి తీరా వీక్షించేలా ప్రత్యేక వ్యూ పాయింట్లను కూడా డెవలప్ చేస్తున్నారు.ఏడాదిలోగా పూర్తి చేయాలని సీఎం గడువు...ఈ ప్రతిష్టాత్మక “ఆంధ్ర మండపం” కన్వెన్షన్ హాల్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, ఏడాదిలోగా పూర్తి చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. వచ్చే ఏడాది జరగనున్న కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ భాగస్వామ్య సదస్సును ఈ కొత్త కన్వెన్షన్ సెంటర్‌లోనే నిర్వహించేలా పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు.ప్రకృతి అందాల నడుమ, అంతర్జాతీయ హంగులతో నిర్మాణం కాబోతున్న ఈ “ఆంధ్ర మండపం” పూర్తైతే, విశాఖపట్నం ప్రపంచ పటంలో ఒక ప్రధాన వాణిజ్య, పర్యాటక కేంద్రంగా మరింత వెలుగొందుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

తిరుమలలో ఐదో డైనింగ్‌హాల్ నిర్మిస్తున్న టీటీడీ.. శ్రీవారి భక్తులు కోసం కీలక నిర్ణయం



తిరుమల: భక్తులకు అన్నప్రసాదం కోసం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉన్న హాళ్లు సరిపోకపోవడంతో తాజాగా ఐదో డైనింగ్ హాల్ నిర్మిస్తోంది. రూ.4.5 కోట్లతో నూతనంగా ఐదో డైనింగ్‌హాల్ నిర్మిస్తున్నారు. ఈ హాల్ అందుబాటులోకి వస్తే ఎక్కువమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు టీటీడీ ఉచితం అన్నప్రసాదం వితరణ చేస్తోంది. ప్రతి రోజూ 90వేలమంది నుంచి లక్షమంది వరకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. తిరుమల అన్నప్రసాదం స్వీకరించడానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో.. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఐదో డైనింగ్ హాల్ నిర్మాణాన్ని టీటీడీ ప్రారంభించింది. 2011 జులై 7న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. అన్నప్రసాద కేంద్రంలో నాలుగు హాళ్లు ఉండగా.. ఒక్కో హాల్లో రెండువేల చొప్పున నాలుగు హాళ్లలో ఎనిమిదివేల మంది వరకు ఒకేసారి భోజనం చేసే సదుపాయం కల్పిస్తున్నారు.తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంతో పాటుగా శ్రీఅక్షయ, వకుళామాత కిచెన్‌లలో కూడా అన్నప్రసాదాలను తయారు చేస్తున్నారు. కొంతకాలంగా రద్దీ పెరుగదల పెరగడంతో.. వెంగమాంబ కేంద్రంలోని నాలుగు డైనింగ్ హాళ్లు సరిపోవడం లేదు. అందుకే అన్నప్రసాదం బాధ్యతలు చూసే ఉన్నతాధికారుల వినతి మేరకు.. టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి చొరవ తీసుకున్నారు. వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రానికి ఉత్తరం వైపున మొత్తం రూ.4.5 కోట్లతో నూతనంగా ఐదో డైనింగ్‌హాల్ నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం పునాదులు తీశారు.. 5,500 చదరపు అడుగులతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని వెయిటింగ్ హాల్ నిర్మిస్తారు. మొదటి అంతస్తును 5,500 చదరపు అడుగులలో నిర్మిస్తారు.. ఇందులో మరో 500 మంది వరకు అన్నప్రసాదాలు స్వీకరించేలా ప్లాన్ చేశారు.

తిరుమల శ్రీవారి ఆలయంలో కైశిక ద్వాదశి ఆస్థానంతిరుమలలో శ్రీవారి ఆలయంలో కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువ ఝామున 4.30 నుండి 5.45 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.పురాణాల ప్రకారం శ్రీ వైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ పెరుమాళ్ కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది. కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. తాను శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని నంబదువాన్ ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ సాధికారిక మండలి చైర్మన్, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, జేఈవో డాక్టర్ శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

‘ఈ వయసులో రాజకీయాలు అవసరమా?’.. విజయసాయిరెడ్డికి మనవరాలి ప్రశ్న.. ఆయన సమాధానం ఇదే



అమరావతి : ఏపీ రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈ నెల 11న పరివర్తన రాజనీతి పార్టీని స్థాపించారు. ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా తమ పార్టీ ఉంటుందని..యువతకు అవకాశాలు ఇస్తామన్నారు. అయితే తాజాగా ఆయనతో నందమూరి తారకరత్న కుమార్తె నిష్క ఓ వీడియో చేసి ట్వీట్ చేశారు. ఈ వయసులో రాజకీయాలు అవసరమా అంటూ నిష్క ప్రశ్నించగా.. ఆయన సమాధానం ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పరివర్తన రాజనీతి పార్టీ ని ఈ నెల 11న ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన పార్టీ నిర్మాణంపై ఫోకస్ పెట్టారు.. 5 లక్షలకుపైగా సభ్యత్వాలు పూర్తి చేసినట్లు ప్రకటించారు. ఆయన తన వ్యక్తిగత ఎక్స్ అకౌంట్ ద్వారా, పరివర్తన రాజనీతి పార్టీ సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా కొన్ని ట్వీట్లు చేస్తున్నారు. ఏపీలో సమస్యలతో పాటుగా పలు కీలక అంశాలపై ఆయన వీడియోలు చేసి ట్వీట్ చేస్తున్నారు. తాజాగా దివంగత నందమూరి తారకరత్న కుమార్తె నిష్కతో విజయసాయిరెడ్డి ఓ వీడియో చేశారు. మనవరాలు నిష్క అడిగిన ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సమాధానం ఇచ్చారు.‘తాత కామెంట్స్‌లో అందరూ.. ఈ వయసులో నీకు రాజకీయాలు అవసరమా, విశ్రాంతి తీసుకోవచ్చు కదా అని అడుగుతున్నారు.. వాళ్లకు ఏమని రిప్లై ఇవ్వను’ అంటూ నిష్క విజయసాయిరెడ్డిని ప్రశ్నించారు. ‘ఇప్పుడే వారికి రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదు. వాళ్లకు వచ్చిన ప్రశ్న, అనుమానం కూడా మంచిదే. వయసుకు గౌరవం దానంతటదే రావొచ్చు.. కానీ నమ్మకం మాత్రం దానంతటదే రాదు కదా. నేను కెరీర్ బిల్డ్ చేసుకోవాల్సిన అవసరం లేదు.. ఏ పదవినో కాపాడుకోవాల్సిన అవసరం అంతకంటే లేదు’ అన్నారు విజయసాయిరెడ్డి.

‘నేను చెప్పేది ఉపయోగపడుతుందా.. చెప్పిన పని జరుగుతుందా.. దాని బేసిస్ మీద జడ్జి చేయమని కామెంట్స్ చేసిన వారికి చెప్పు. ఒక సంవత్సరం వెయిట్ చెయ్.. నేను పనిచేసే పని కనిపిస్తే, నచ్చితే నాకు లైక్ కొట్టు. ఒకవేళ నాకు పనిచేయకపోయినా, నచ్చకపోయినా కామెంట్స్ పెట్టినవారికి లైక్ కొట్టు. వయసు చూసి గౌరవించొచ్చు.. పని చూసే నమ్మాలి’ అన్నారు.‘నా వయసు గురించి మాట్లాడుతున్నవాళ్ళకి నా సమాధానం ఇది. నా అనుభవం, ఉడుకు రక్తంతో ఉరకలేసే యువతతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వం-బానిసత్వంగా మారిన రాజకీయాన్ని మార్చడమే నా ఏకైక లక్ష్యం. కొంతమంది నాయకుల మాదిరిగా నేనే పార్టీ-నేనే సర్వస్వం అనే నియంతృత్వ పోకడలకు పరివర్తన రాజనీతి పార్టీ (ఆర్‌ఆర్‌ఆర్) లో చోటు లేదు. ఆత్మగౌరవం నుంచి, కుటుంబ, కుల, మత రాజకీయ పార్టీల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ-ఆర్‌ఆర్‌ఆర్. ఆంధ్రప్రదేశ్ లో వేళ్ళూనుకుపోయిన క్షుద్ర రాజకీయాలను కూకటివేళ్ళతో పెకలించేందుకు నేను రెడీ. నాతో కలిసి నడిచేందుకు మీరు రెడీనా..?’ అంటూ పార్టీ ఎక్స్ అకౌంట్ నుంచి ట్వీట్ చేశారు.‘అభివృద్ధిని గాలికొదిలేసి, సంక్షేమ పథకాల బటన్లు నొక్కితే.. ప్రజలు అధికారం ఇస్తారనుకునే రోజులు పోయాయి. బటన్లు నొక్కితే కాదు.. ప్రజారంజకంగా పరిపాలన చేస్తేనే ప్రజలు అందలమెక్కిస్తారన్నది
ఆ రెండు పార్టీలు ఇప్పటికైనా గుర్తెరగాలి. పరిపాలనను తమ చెప్పుచేతల్లో పెట్టుకుని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ.. గెలిచాం అంటే, ఆ గెలుపు
తాత్కాలికమే’ అన్నారు.

విశాఖ సీఐఐ సమ్మిట్‌తో ఏపీకి రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు: రామ్మోహన్ నాయుడు



విశాఖపట్నం, నవంబర్ 21: విశాఖకు సీఐఐ సమ్మిట్ కొత్త కాదని.. సమ్మిట్ ద్వారా ఏపీ బ్రాండ్ వాల్యూను ప్రమోట్ చేయగలిగామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈరోజు (శనివారం) వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా జరగని విధంగా విశాఖ సీఐఐ సమ్మిట్ జరిగిందని తెలిపారు. ఇంటర్ నేషనల్ స్టాండర్డ్‌తో సమ్మిట్‌ను నిర్వహించారని అన్నారు. సుమారు రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని.. వచ్చిన పెట్టుబడులను గ్రౌండ్ అయ్యేలా చేశారని చెప్పారు.
దేశంలో వంద రూపాయలు వస్తే.. ఏపీకి 25 రూపాయిలు వస్తున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఫలితంగా ఇక్కడి బిడ్డలకు ఉపాధి వస్తుందని చెప్పుకొచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను హబ్‌గా తయారు చేస్తున్నామని.. ప్రతిరోజూ విమాన సర్వీసులను పెంచుకుంటూ వెళ్తున్నామన్నారు. ఇప్పుడున్న ఎయిర్ సర్వీస్‌తో పాటు కొత్త ఎయిర్ సర్వీస్‌లను తీసుకొస్తున్నామని తెలిపారు. విశాఖ- తిరుపతి, విశాఖ -విజయవాడకు విమానాలను పెంచామని అన్నారు.తిరుపతి నుంచి గల్ఫ్‌కు విమాన సేవలు ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఏపీలో చిన్న ఎయిర్‌పోర్టులు పెంచుతామని చెప్పారు. శ్రీకాకుళం, కుప్పం సైట్ క్లియరెన్స్ ఇచ్చామన్నారు. 2024 కంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు కూటమికి వస్తున్నాయన్నారు. శ్రీకాకుళం ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నానని.. ప్రచారంలో పాల్గొంటున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

విజయవాడ ఆటోనగర్‌లో టాయ్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం.. కోట్ల ఆస్తి నష్టం



విజయవాడ, నవంబరు 21: నగరంలోని ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆటోనగర్ మూడో క్రాస్ రోడ్, రోడ్ నంబర్ 2లో ఉన్న టాయ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు యూనిట్ మొత్తం వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి.
ఈ ప్రమాదంలో ఫ్యాక్టరీలోని మొదటి.. రెండో అంతస్తులు పూర్తిగా మంటలకు ఆహుతైనట్లు సమాచారం. యూనిట్‌లో పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన పిల్లలకు సంబంధించిన బొమ్మలు, తయారీ సామగ్రి, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే రెండు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ అగ్నిప్రమాదంపై ఏసీపీ దామోదర్ మాట్లాడుతూ.. ఆటోనగర్ మూడో క్రాస్ రోడ్, రోడ్ నంబర్ 2లోని టాయ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఉదయం 7 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు ఐదు కోట్ల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగి ఉంటుందని యూనిట్ నిర్వాహకులు చెబుతున్నారని పేర్కొన్నారు. అయితే అగ్నిప్రమాదంలో కొన్ని కీలక రికార్డులు సైతం కాలిపోవడంతో వాస్తవంగా ఎంత మేర నష్టం వాటిల్లిందన్నది ఇంకా పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉందన్నారు. ఈ యూనిట్‌లో తయారయ్యే పిల్లలకు సంబంధించిన బొమ్మలు, ఇతర ఉత్పత్తులను సుమారు ఆరు దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం.

రాజకీయాల్లో వీడ్కోలు ఉండదు.. మాజీ కార్పొరేటర్లకూ సమాన గౌరవం: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు, నవంబర్ 21: రాజకీయాల్లో వీడ్కోలు అనేది లేదని.. కార్పొరేటర్ అయినా మాజీ కార్పొరేటర్ అయినా రాజకీయ సేవలో సమాన భాగస్వామ్యం ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ చివరి సర్వ సభ్య సమావేశం జరిగింది. వీడ్కోలు సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలతో కలిసి పని చేసేవారికి ఎప్పుడూ గౌరవం ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా కలిసి పని చేద్దామన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ వ్యూహాలు, ఎత్తులు పైఎత్తులు సహజమని చెప్పుకొచ్చారు. అయితే ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.
ప్రస్తుత మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఐదేళ్లు కార్పొరేషన్‌లో కలిసి పని చేశామని.. తాను డిప్యూటీ మేయర్ నుంచి మేయర్‌గా రేపటి నుంచి విధుల్లోకి రానున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ సమావేశంలో తన వల్ల వ్యక్తిగతంగా బాధపడి ఉంటే క్షమించాలని కోరారు. ‘కొత్త పాలకవర్గం దృష్టికి మీరు కూడా సమస్యలు తీసుకు వచ్చి ప్రజాసేవలో భాగంకావాలి’ అంటూ మేయర్ రూప్ కుమార్ పేర్కొన్నారు.

ఏపీ కూటమిలో లుకలుకలు.. రాజీనామా ఆలోచనలో బీజేపీ ఎమ్మెల్యే



అమరావతి : కడపజడ్పీ చైర్మన్ ఎన్నిక విషయంలో హామీ ఇచ్చి మాటమార్చినందుకు ఏపీ బీజేపీ ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి అలకబూనారు. తన అన్న కుమారుడికి జడ్పీ చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చి చివరి నిమిషంలో మరొకరి పేరును ఖరారు చేయడం పట్ల ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.నిర్ణయం మార్చుకోకపోతే తనతో పాటు తన జడ్పీటీసీలుగా గెలిచిన అన్న కుమారులు రాజేశ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి రాజీనామాల ఉపసంహరణ నిర్ణయాన్ని మార్చుకోబోమని స్పష్టం చేశారు. ఏపీలో బీజేపీకి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని బీజేపీ ఎమ్మెల్యే ఆరోపించారు. మంత్రి లోకేష్‌తో చర్చలు జరిగినా ఆమోదయోగ్యం కాలేదని వాపోయారు.ఢిల్లీ నుంచి వచ్చిన బీజేపీ ముఖ్య నాయకులకు ఏపీలో జరుగుతున్న పరిణామాలను వివరించానని వెల్లడించారు. తగిన నివేదికలతో ఢిల్లీకి రావాలని సూచించారని వివరించారు.ఢిల్లీలో స్పష్టత వచ్చే వరకు రాజీనామాలు వెనక్కి తీసుకోరని తెలిపారు.

ప్రజాబలం

నాగ్‌పూర్ పేరును 'దీక్షాభూమి'గా మార్చండి: సంజయ్ రౌత్



మహారాష్ట్ర రాజధాని ముంబైలోని దాదర్ మెట్రో స్టేషన్ పేరును 'చైత్యభూమి'గా మార్చాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ దీనిపై స్పందించారు.'నాగ్‌పూర్' పేరును కూడా 'దీక్షాభూమి'గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియాతో సంజయ్ రౌత్ మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, 1956 అక్టోబర్‌లో నాగ్‌పూర్‌లో తన అనుచరులతో కలిసి బౌద్ధమతాన్ని స్వీకరించారని గుర్తు చేశారు. అంబేద్కర్ పట్ల దేశమంతా ఎంతో గౌరవం, గాఢమైన విశ్వాసం కలిగి ఉన్నదని తెలిపారు. 'దాదర్ అనేది కేవలం ఒక స్టేషన్ మాత్రమే. డాక్టర్ అంబేద్కర్ గారికి ఇచ్చే అత్యున్నత గౌరవం నాగ్‌పూర్ పేరును 'దీక్షాభూమి'గా మార్చడమే అవుతుంది. ముఖ్యమంత్రి దీనిపై ప్రతిపాదన తీసుకురావాలి. మేము దానికి మద్దతు ఇస్తాం. డాక్టర్ అంబేద్కర్ జీవితంలో సామాజిక విప్లవం నాగ్‌పూర్‌లోని దీక్షాభూమి నుంచే మొదలైంది. ఈ విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే, ప్రభుత్వానికి మేం అండగా నిలుస్తాం' అని ఆయన అన్నారు.కాగా, 1956 డిసెంబర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మరణించిన తర్వాత ముంబైలోని దాదర్ ప్రాంతంలోని 'చైత్యభూమి' వద్ద ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఈ నేపథ్యంలో ముంబైలోని దాదర్ మెట్రో స్టేషన్ పేరును 'చైత్యభూమి'గా మారుస్తామని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఇటీవల తెలిపారు. దీనికి అవసరమైన ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని అన్నారు. అయితే బీఆర్ అంబేద్కర్ గౌరవార్థం నాగ్‌పూర్ పేరును కూడా 'దీక్షాభూమి'గా మార్చాలని ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) డిమాండ్ చేస్తున్నది.

వైద్య విద్యార్థినిని.. కాలేజీ క్యాంపస్ నుంచి కిడ్నాప్ చేసిన కుటుంబ సభ్యులు



వైద్య విద్యార్థిని మతాంతర వ్యక్తిని ప్రేమించడంపై ఆమె కుటుంబ సభ్యులు ఆగ్రహించారు. ఒక వాహనంలో ఆ మెడికల్ కాలేజీ క్యాంపస్‌కు చేరుకున్నారు. ఆ యువతిని బలవంతంగా వాహనంలోకి ఎక్కించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులపై కిడ్నాప్ కేసు నమోదైంది. కర్ణాటకలోని మంగళూరులో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 19న సాయంత్రం వేళ కనచూర్ మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోకి థార్ వాహనం వచ్చింది. వైద్య విద్య చదువుతున్న విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా ఆ వాహనం వద్దకు ఈడ్చుకొని వచ్చారు. ఆమెను అందులోకి ఎక్కించుకుని తీసుకెళ్లారు. హిందూ మతానికి చెందిన వ్యక్తితో ఆ ముస్లిం యువతి ప్రేమలో ఉండటంతో ఆమె కుటుంబ సభ్యులు అసంతృప్తితో ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది.కాగా, మెడికల్ కాలేజీ క్యాంపస్ నుంచి విద్యార్థిని కిడ్నాప్ కావడం కలకలం రేపింది. ఆ కాలేజీ యాజమాన్యం దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆ యువతిని క్యాంపస్ నుంచి బలవంతంగా తీసుకెళ్లిన ఆమె కుటుంబ సభ్యులపై పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

పెరూలో 6.9 తీవ్రతతో భారీ భూకంపం.. రాజధానిలోనూ ప్రకంపనలు..



దక్షిణ అమెరికా దేశమైన పెరూలో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. మధ్య పెరూలోని ఆండీస్ పర్వత ప్రాంతాల్లో రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రతతో భూమి కంపించింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి 7:09 గంటలకు భూకంపం సంభవించిందని యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. దీని కేంద్రం ఆండీస్ పర్వత ప్రాంతంలోని జునిన్‌కు ఉత్తరాన 34 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు పేర్కొంది. అలాగే, భూమి లోపల 108 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడించింది.భూప్రకంపనలు పెరూ రాజధాని లిమానీ తాకడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మరోవైపు, ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని పెరూ జియోఫిజికల్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. కాగా, ప్రపంచంలో తరచుగా భూకంపాలు సంభవించే పసిఫిక్ బేసిన్‌లోని రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో పెరూ దేశం ఉంది. దీంతో ఇక్కడ తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి.
ఈ ఏడాది ఆగస్టులో పెరూలోని ఆండీస్ పర్వత ప్రాంతంలో 6.7 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఈ సందర్భంగా ఇద్దరు గాయపడగా, అనేక ఇళ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు సహా ఇతర భవనాలు దెబ్బతిన్నాయి. అలాగే, జూలైలోనూ జునిన్ ప్రాంతంలో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 30 మంది గాయపడ్డారు.

మ్యూజియంగా ఇటలీలోని సోనియా గాంధీ చిన్ననాటి ఇల్లు.. గాంధీ కుటుంబంపై అభిమానంతో కొనుగోలు చేసిన పంజాబ్ వ్యాపారవేత్త



కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీకి చెందిన ఇటలీలోని చిన్ననాటి నివాసాన్ని పంజాబ్‌కు చెందిన వ్యాపారవేత్త సుఖ్‌దేవ్ సింగ్ కాంగ్ ఆరేళ్ల కిందట కొనుగోలు చేశారు. భారత్ నుంచి వలస వెళ్లిన ఆయనకు గాంధీ కుటుంబం అంటే ఎంతో అభిమానం. ఆ అభిమానమే అతడ్ని సోనియా నివాసం కొనేందుకు పురికొల్పింది. దీనిని అద్దెకు అడిగినా, గురుద్వారాకు అప్పగించాలని కోరినా సున్నితంగా తిరస్కరించారు. ఇప్పుడు దీనిని ఏకంగా మ్యూజియంగా మార్చాలని ఆయన నిర్ణయించుకున్నారు.కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఇటలీలోని చిన్ననాటి ఇల్లు త్వరలోనే ఒక మ్యూజియంగా మారే అవకాశం ఉంది. ఆరేళ్ల కిందట ఆ ఇంటిని భారత్ నుంచి ఇటలీకి వలసవెళ్లిన సిక్కు వ్యాపారవేత్త సుఖ్‌దేవ్ సింగ్ కాంగ్ కొనుగోలు చేశారు. ఇప్పుడు దానిని మ్యూజియంగా మార్చాలనే ప్రణాళికలో ఆయన ఉన్నారు. ఈ నేపథ్యంలో మ్యూజియంలో ప్రదర్శించడానికి వీలుగా కొన్ని జ్ఞాపికలు (కలెక్టిబుల్స్) సేకరించేందుకు గాంధీ కుటుంబాన్ని కలవాలని తాను ఆసక్తిగా ఉన్నట్లు సుఖ్‌దేవ్ సింగ్ తెలిపారు. "దీనిని 'ఇండియన్ హౌస్' అని పిలుస్తారు.. దీనిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. ఇంటి బయట ఉన్న నేమ్‌ప్లేట్‌పై 'సోనియా గాంధీ జన్మస్థలం' అని రాసి ఉంటుంది" అని ఆయన ఫోన్‌లో పీటీఐ తెలిపారు.ఇటలీలోని విసెంజా ప్రావిన్స్‌లోని లూసియానాలో ఉన్న గ్రే స్టోన్, కాంక్రీటుతో నిర్మించిన ఆరు గదుల ఇల్లు, బ్రెసియాలోని తన నివాసానికి దాదాపు గంట ప్రయాణ దూరంలో ఉందని 52 ఏళ్ల కాంగ్ చెప్పారు. సోనియా గాంధీ 1946 డిసెంబర్ 9న అక్కడే జన్మించారని, తన బాల్యంలోని తొలి నాళ్లను అక్కడే గడిపారని ఆయన గుర్తు చేసుకున్నారు. పంజాబ్‌లోని హోషియార్‌పూర్ జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన కాంగ్.. 1992లో ఇటలీకి వలస వెళ్లి అక్కడ స్థిరపడ్డారు.ప్రస్తుతం అమృత్‌సర్ పర్యటనలో ఉన్న కాంగ్, అక్కడ స్థిరపడటం అంత సులభం కాలేదని చెబుతూ, 'గతంలో నేను డెయిరీ ఫామ్, వ్యవసాయ రంగం, ఒక ఫ్యాక్టరీలో పనిచేశాను...' అని ఆయన అన్నారు. "2020లో నా భార్య, కుమార్తె పేర్ల మీద ఈ ఇంటిని కొనుగోలు చేశాను... ఇంటి వద్ద ఒక కేర్‌టేకర్‌ను నియమించాం... పర్యాటకులు ఎవరైనా ఈ ఇంటిని చూడాలనుకుంటే, ఆ కేర్‌టేకర్ వారికి సహాయం చేస్తారు" అని ఆయన చెప్పారు. ఆస్తి పన్నుతో సహా ఈ ఇంటి నిర్వహణ కోసం కాంగ్ ఏటా సుమారు 1,000 యూరోలు ఖర్చు చేస్తున్నారు.తాము గాంధీ కుటుంబ అభిమానులమని, ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున బహిరంగ వేడుకను నిర్వహించి సోనియా గాంధీ పుట్టినరోజును జరుపుకుంటామని ఆయన తెలిపారు. తాను ఆ ఇంటిని ఎలా కొనుగోలు చేశారో వివరిస్తూ, "ఆ ఇల్లు ఒక భారతీయ, సిక్కు కుటుంబానికి దక్కాలనే ఆసక్తితో నుంచి, ఏదో ఒకరోజు దీనిని మ్యూజియంగా అభివృద్ధి చేయాలనే ఆశతో దానిని అలాగే ఉంచారు.

పార్కులో జంటపై ముస్లిం బాలురు దాడి.. తర్వాత ఏం జరిగిందంటే?



ఒక పార్కులో ఉన్న జంటపై ముస్లిం బాలురు దాడికి పాల్పడ్డారు. వారిని వేధించడంతో పాటు యువతితో పాటు ఉన్న వ్యక్తిని కొట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ ముస్లిం బాలురపై పోలీసులు చర్యలు చేపట్టారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 20న ముంబైలోని కుర్లా వెస్ట్‌లో ఫీనిక్స్ మాల్ వెనుక ఉన్న ప్రమోద్ మహాజన్ గార్డెన్‌లో యువతి, యువకుడు ఫొటోలు తీసుకుంటున్నారు. సుమారు పది మంది ముస్లిం మైనర్ బాలురు ఆ జంటను వేధించారు. వారిపై దాడి చేశారు. యువతితో పాటు ఉన్న వ్యక్తిపై పంచ్‌లు ఇవ్వడంతో పాటు కర్రలతో కొట్టారు. ఆ వ్యక్తితో ఉన్న మహిళ ఈ దాడిని ఆపేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ జంట అక్కడి నుంచి వెళ్లిపోయారు.కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే బజరంగ్ దళ్ కార్యకర్తలు ఆ పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈ సంఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. పార్కును నిర్వహిస్తున్న బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)పై మండిపడ్డారు. సందర్శకులకు తగిన భద్రత కల్పించలేనప్పుడు ఈ పార్కును ఎందుకు తెరిచారని వారు ప్రశ్నించారు. భద్రతా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే తామే స్వయంగా రంగంలోకి దిగుతామని బజరంగ్ దళ్ కార్యకర్తలు హెచ్చరించారు.మరోవైపు బీజేపీ నాయకుడు కిరీట్ సోమయ్య ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. హిందూ జంటపై ముస్లిం బాలురు దాడి చేసినట్లు ఆయన ఆరోపించారు. 'ముస్లిం దుండగుల చర్య' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.అయితే ఈ సంఘటనపై పోలీసులు స్పందించారు. పార్క్‌లో జంటపై దాడి చేసిన ముస్లిం మైనర్ బాలురను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. నిందితులను బాల నేరస్థుల న్యాయ మండలి (జువెనైల్ జస్టిస్ బోర్డు) ముందు హాజరుపరిచి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఆ పిల్లల తల్లిదండ్రులకు కూడా నోటీసులు జారీ చేసినట్లు పోలీస్ అధికారి వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో పౌరులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాగా, పార్కులో ఉన్న జంటపై ముస్లిం బాలురు దాడి చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

రైలుబోగీలో మహిళపై హత్యాచారం కేసు.. బంగారు ఉంగరం ఆధారంగా మృతురాలి గుర్తింపు..!





ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన వ్యక్తిని మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు ఉంగర పట్టించింది. తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి (ఖుఅఎఐఎబఎఠతీఅ) జిల్లాలోని నాగర్‌కోయిల్ రైల్వే యార్డు నిలిపి ఉంచిన ఒక పాత రైలుబోగీలో ఈ నెల 13న యాభై నాలుగేళ్ల మహిళ హత్యకు గురైంది. నిందితుడు ముందుగా ఆమెపై అత్యాచారానికి పాల్పడి, ఆపై హత్యచేసినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులకు ఎలాంటి క్లూ లేకపోవడం సవాల్‌గా మారింది.ఈ క్రమంలో మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు ఉంగరం కీలక క్లూగా మారింది. పాము ఆకారంలో డిజైన్ చేసి ఉన్న ఆ బంగారు ఉంగరం ఆధారంగా పోలీసులు కేసును చేధించారు. రైల్వే పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆ ఉంగరంపై ఉన్న హాల్‌మార్క్ గుర్తులను బట్టి అది గుజరాత్‌కు చెందినదని పోలీసులు గుర్తించారు. అక్కడ ఉంగరం విక్రయించిన వ్యక్తిని విచారించగా ఆ ఉంగరాన్ని ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఉండే ఒక రిటైలర్‌కు పంపినట్లు తేలింది.ఈ ఆధారంతో పోలీసులు ఆ రిటైలర్ దగ్గరికి వెళ్లి మృతురాలి పాన్ వివరాలను, అలాగే నగలు కొనుగోలు చేసేటప్పుడు ఆమె ఇచ్చిన మధ్యప్రదేశ్‌కు చెందిన చిరునామాను సేకరించారు. పోలీసులు అక్కడికి వెళ్లి కుటుంబాన్ని గుర్తించారు. సదరు మహిళ మూడు నెలల క్రితమే ఇళ్లు విడిచి వెళ్లినట్లు వెల్లడైంది. మరణవార్త తెలియడంతో ఇప్పుడు ఆమె భర్త, పిల్లలు కన్యాకుమారికి బయలుదేరారు. దర్యాప్తు ప్రారంభించిన ఆరు గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేశారు.
అధికారులు మొదట ముగ్గురు అనుమానితులను గుర్తించారు. దర్యాప్తులో రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్ కీలకమైంది. ఆ ఫుటేజ్‌లో తెల్లటి దుస్తులు ధరించిన ఒక వ్యక్తి కోచ్‌లలో ఒకదాని నుంచి బయటకు వస్తున్నట్లు కనిపించింది. అతడిని తమదైన స్టైల్‌లో పోలీసులు విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు సమాచారం. రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై తిరిగే ఒక బిచ్చగాడిగా అతడిని గుర్తించారు. గతంలో ఆ మహిళను హంతకుడు కొన్నిసార్లు కలిసినట్లుగా కూడా అనుమానిస్తున్నారు.
నిందితుడు ధరించి కాలువలో పారవేసినట్లుగా భావిస్తున్న రక్తపు మరకలున్న చొక్కాను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు రైల్వేస్ డీజీపీ కె వన్నియా పెరుమాళ్ ఈ దర్యాప్తును, ముఖ్యంగా రైల్వే ఎస్పీ చేసిన కృషిని అభినందించారు. మరణానికి కారణాన్ని నిర్ధారించడానికి, లైంగిక దాడిని ధృవీకరించడానికి మహిళ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం పరీక్షకు పంపారు. నిందితుడు మహిళపై లైంగికదాడి చేసి, శారీరకంగా హింసించి, ఛాతీపై తన్ని చంపినట్లు ఒప్పుకున్నాడని అధికారులు చెబుతున్నారు.

పుతిన్ ఓ హంతకుడు.. ట్రంప్ వ్యాఖ్యలకు జెలెన్‌స్కీ కౌంటర్..



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడిగా అభివర్ణించడంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. తమ దేశానికి పుతిన్ శత్రువని, ఆయన ఒక హంతకుడని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని చాలా మంది ప్రజలు కూడా పుతిన్‌ను హంతకుడిగానే చూస్తారని అన్నారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యల నేపథ్యంలో జెలెన్‌స్కీ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయిపుతిన్‌ను ట్రంప్ తన స్నేహితుడిగా పేర్కొన్న విషయంపై జెలెన్‌స్కీని సీఎన్ఎన్ ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. పుతిన్ తమకు శత్రువని, తమ దృష్టిలో ఆయన ఒక హంతకుడని స్పష్టం చేశారు. ప్రపంచంలోని చాలా మంది ప్రజలు కూడా ఆయనను అలాగే భావిస్తారని పేర్కొన్నారు. ట్రంప్ స్నేహితుడిగా సంబోధించడం వల్ల పుతిన్‌పై అంతర్జాతీయ ఒత్తిడి తగ్గే అవకాశం ఉందని జెలెన్‌స్కీ అభిప్రాయపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు రష్యా అధ్యక్షుడికి మరింత ధైర్యాన్ని ఇవ్వవచ్చని, ఉక్రెయిన్‌పై దాడులు కొనసాగించేందుకు అవకాశం కల్పించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల చైనాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత ట్రంప్ వాషింగ్టన్‌లో మీడియాతో మాట్లాడుతూ పుతిన్‌తో తనకు అద్భుతమైన సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని పుతిన్ కూడా కోరుకుంటున్నారని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అయితే పుతిన్, జెలెన్‌స్కీ మధ్య పరస్పర విభేదాలు తీవ్రంగా ఉన్నాయని, ఇద్దరూ ఒకరినొకరు ద్వేషిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని చెప్పారు ట్రంప్ వ్యాఖ్యలపై అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ.. రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల్లో అమెరికా కీలక పాత్ర పోషించగలదని జెలెన్‌స్కీ పేర్కొన్నారు ప్రపంచంలో తమకు లభించగల బలమైన మధ్యవర్తి అమెరికానేనని అన్నారు. పుతిన్ ఇతర దేశాల మాట వినకపోయినా అమెరికా, చైనాల మాట వినే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. రష్యాపై ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా వద్ద భారీ స్థాయిలో రాజకీయ, ఆర్థిక అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

ఆపరేషన్ సింధూర్'లో పాకిస్థాన్‌కు చైనా సపోర్ట్ వెనుక పెద్ద ప్లానే ఉంది: అమెరికా కమిషన్ రిపోర్టు



ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా తెర వెనుక నుంచి సాయం అందించిందని.. దీని వెనుక భారీ ప్లానింగ్ ఉందని అమెరికా రిపోర్టు వెల్లడించింది. భారత్ ఎదగడం తనకు ఇబ్బందికరంగా భావిస్తోన్న చైనా.. ఢిల్లీని కట్టడి చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తోందని.. పాకిస్థాన్‌తో దోస్తీ అందులో ఒకటి మాత్రమేనని అమెరికా రిపోర్టు పేర్కొంది. దీన్ని అర్థం చేసుకున్న భారత్ కూడా సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, డ్రోన్లపై ఫోకస్ పెట్టిందని తెలిపింది.అమెరికా–చైనా ఎకనమిక్ అండ్ సెక్యూరిటీ రివ్యూ కమిషన్ 2026 వార్షిక రిపోర్టులో 'చైనాస్ అదర్ ఫ్రంట్: ఇండియా అండ్ ది ఫ్యూచర్ ఆఫ్ యూఎస్ స్ట్రాటజీ ఇన్ ఇది ఇండో–పసిఫిక్' పేరిట ఒక పూర్తి చాప్టర్‌ను రూపొందించారు.భారతదేశం సైనికంగా, ఆర్థికంగా ఎదుగుతుండటం తమకు వ్యూహాత్మక సవాల్‌గా బీజింగ్ పరిగణిస్తోందని అమెరికా కమిషన్ రిపోర్టు నిర్ధారించింది. 2026 ఫిబ్రవరి నాటి కమిషన్ విచారణ, ఇండియాలో జరిపిన నిజనిర్ధారణ పర్యటన, అధికారులు, వ్యాపారవేత్తలతో జరిపిన సమావేశాలు, ఇతర పరిశోధనల ఆధారంగా ఈ రిపోర్టును రూపొందించారు.ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇవ్వడం అనేది ఇండియాను బ్యాలెన్స్ చేయడానికి బీజింగ్ అనుసరిస్తోన్న దీర్ఘకాలిక విధానంగా పేర్కొన్న రిపోర్ట్.. దీని మూలాలు 1962 భారత్–చైనా యుద్ధం నాటివని తెలిపింది.పాకిస్థాన్ కు చైనా నుంచే ఎక్కువగా ఆయుధాలు అందుతున్నాయని.. 2020–24 మధ్య కాలంలో పాక్ ఆయుధ దిగుమతుల్లో 81 శాతం చైనా నుంచే ఉన్నాయని అమెరికా రిపోర్ట్ తెలిపింది. సరిహద్దుల్లో పాకిస్థాన్ యుద్ధం చేయాల్సి వస్తే.. అదే సమయంలో చైనాతో యుద్ధం చేయాల్సి వస్తుందనే భారత్ ఆందోళనను ఆపరేషన్ సింధూర్ మరింత పెంచిందని అమెరికా రిపోర్టు పేర్కొంది.ఘర్షణల సమయంలో చైనా నేరుగా యుద్ధంలోకి దిగకుండానే.. పాకిస్థాన్‌ను ఎలా బలోపేతం చేయగలదనే విషయాన్ని ఆపరేషన్ సింధూర్ చాటిందని అమెరికా కమిషన్ గుర్తించింది. ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్‌కు చైనా మద్దతుగా నిలిచిన విషయాన్ని భారత్ ఇప్పటికే ఎత్తి చూపింది. భారత్, చైనా మధ్య దీర్ఘకాలికంగా సరిహద్దు వివాదం ఉన్నప్పటికీ.. ఇటీవలి కాలంలో ఈ రెండు దేశాల దౌత్య సంబంధాల్లో కొంత సానుకూల మార్పు కనిపించింది.
ఆపరేషన్ సింధూర్ టైంలో చైనా నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునిక ఆయుధాలను పాకిస్థాన్ ఉపయోగించిందని.. అదే సమయంలో హ్యాకర్లు భారత ప్రభుత్వ ఐటీ వ్యవస్థలు, టెలీకమ్యూనికేషన్స్, డిజిటల్ సేవలపై భారీ స్థాయిలో దాడులకు ప్రయత్నించారని అమెరికా రిపోర్టు పేర్కొంది. సైబర్ దాడులు ఎక్కడి నుంచి జరిగాయో నిర్ధారించలేకపోయినప్పటికీ.. ఈ దాడుల మూలాలు చైనాలో ఉన్నట్లు చైనా–భారత్ సైనిక నిపుణుడైన సమీర్ లాల్వానీ ఇచ్చిన వాంగూల్మాన్ని ఉటంకించింది.ఈ ఉద్రిక్తతల సమయంలోనే అత్యాధునిక సెన్సార్లతో ఉన్న సర్వే నౌకను భారత తీరంలోని సముద్ర జలాల్లోకి చైనా పంపించిందని.. మరో నౌకను బంగాళాఖాతంలోకి పంపిందని రిపోర్టు పేర్కొంది. భారత సైనిక బలగాల కదలికలను పసిగట్టి.. ఆ సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేసేందుకు చైనా ఇలా చేసి ఉండొచ్చని ఆ రిపోర్ట్ వెల్లడించింది.
ఫ్రాన్స్ నుంచి భారత్ సమకూర్చుకున్న రాఫెల్ ఫైటర్ జెట్ల ప్రతిష్టను దెబ్బతీయడానికి.. చైనా తయారు చేసిన జే–10 ఫైటర్లను ప్రమోట్ చేసుకోవడానికి కూడా ఆన్‌లైన్ శక్తులు తప్పుడు సమాచారం ప్రచారం చేశాయని నివేదిక తెలిపింది.
చైనా మల్టిపుల్ డొమైన్స్ వ్యూహంలో పాకిస్థాన్ ఒక భాగం మాత్రమేనన్న రిపోర్ట్.. 3400 కి.మీ. సరిహద్దు వెంబడి చైనా మౌలిక సదుపాయాలు, ఎయిర్‌ఫీల్డ్స్, రైల్వేలు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లను విస్తరిస్తోందని తెలిపింది.

డయాబెటిస్, ఫ్యాటీ లివర్, గుండె జబ్బులు.. మూడింటికీ ఏంటి సంబంధం..?



మధుమేహం అంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం మాత్రమే కాదు. ఇది శరీరంలోని కాలేయం, గుండె, రక్తనాళాలు సహా అనేక అవయవాలపై ప్రభావం చూపే జీవక్రియ సంబంధిత సమస్య. ముఖ్యంగా భారత్‌లో యువతలోనూ మధుమేహం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాధికి, ఫ్యాటీ లివర్‌కు, గుండె జబ్బులకు మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడం అవసరం. ఈ మూడు సమస్యలకు ప్రధాన కారణాల్లో ఇన్సులిన్ నిరోధకత ఒకటి. రెండో రకం మధుమేహం బయటపడకముందే శరీరంలో ఇన్సులిన్ నిరోధకత ప్రారంభమవుతుంది. ఈ దశలో పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, కొలెస్ట్రాల్ పెరగడం, అధిక రక్తపోటు వంటి మార్పులు కనిపిస్తాయి. ఇవి వివిధ అవయవాలను ప్రభావితం చేసి మధుమేహం, ఫ్యాటీ లివర్, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. అందువల్ల మధుమేహ పరీక్షలు రక్తంలో చక్కెర, హెచ్‌బీఏ1సీ స్థాయిలకే పరిమితం కాకూడదు. రక్తపోటు, కొవ్వు పదార్థాల స్థాయిలు, నడుము చుట్టుకొలత, శరీర బరువు, మూత్రంలో మైక్రోఆల్బుమిన్, మూత్రపిండాల పనితీరును తెలిపే ఈజీఎఫ్ఆర్, కాలేయ పరీక్షలు, కాలేయ స్కాన్, గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా అవసరం.ఫ్యాటీ లివర్ వల్ల ఏం జరుగుతుంది..?ఫ్యాటీ లివర్ ఈ సమస్యల మధ్య మరో ముఖ్యమైన భాగం. దీనిని జీవక్రియ లోపాలతో సంబంధం ఉన్న కొవ్వు కాలేయ వ్యాధి అని కూడా పిలుస్తారు. కాలేయంలో అధికంగా కొవ్వు పేరుకుపోవడంతోపాటు మధుమేహం, స్థూలకాయం, అధిక రక్తపోటు, రక్తంలోని కొవ్వు పదార్థాల్లో మార్పులు వంటి సమస్యలు దీనితో సంబంధం కలిగి ఉంటాయి. కొవ్వు కాలేయం ఉన్న చాలామందిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. సాధారణ ఆరోగ్య పరీక్షల సమయంలోనే ఎక్కువగా బయటపడుతుంది. అయితే ఇది శరీరంలోని జీవక్రియ వ్యవస్థలో సమస్యలు ఉన్నాయనే హెచ్చరికగా భావించాలి. ముఖ్యంగా రెండో రకం మధుమేహం ఉన్నవారికి ఇది మరింత ప్రాధాన్యమైన అంశం. ఇక మధుమేహం ఉన్నవారికి గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే ప్రమాదం కూడా ఎక్కువ. ఈ ప్రమాదం మధుమేహం నిర్ధారణ అయిన తర్వాత క్రమంగా పెరుగుతుంది. ఇన్సులిన్ నిరోధకత, అధిక రక్తపోటు, రక్తంలో కొవ్వు పదార్థాలు, పొట్టలోని అంతర్గత కొవ్వు వంటి అంశాలు సంవత్సరాల పాటు నిశ్శబ్దంగా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ సమస్యల కలయిక కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని పెంచడంతోపాటు గుండె, రక్తనాళాల వ్యాధుల ప్రమాదాన్ని కూడా అధికం చేస్తుంది.

బరువు సరిగ్గా ఉన్నా కూడా సమస్యలే..భారతీయుల్లో ఈ సమస్యల పట్ల మరింత అప్రమత్తత అవసరం. సాధారణంగా సరైన శరీర బరువు ఉన్నవారిలో కూడా పొట్ట చుట్టూ, అంతర్గత అవయవాల దగ్గర కొవ్వు పేరుకుపోయే అవకాశం ఉంటుంది. ఇతర జనాభాతో పోలిస్తే తక్కువ శరీర ద్రవ్యరాశి సూచీ ఉన్నప్పటికీ భారతీయుల్లో జీవక్రియ సంబంధిత సమస్యలు కనిపిస్తుంటాయి. అనారోగ్యకరమైన ఆహారం, ఎక్కువసేపు కూర్చుని ఉండడం, వ్యాయామం లేకపోవడం, ప్యాకెట్ ఆహారాలు, అత్యధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం ఈ ప్రమాదాన్ని పెంచుతాయి. అందువల్ల ముందుగానే పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. రక్తంలో చక్కెర, హెచ్‌బీఏ1సీ, రక్తపోటు, కొవ్వు పదార్థాల స్థాయిలు, నడుము కొలత, మూత్రపిండాల పనితీరు, కాలేయ స్కాన్‌తో పాటు అవసరాన్ని బట్టి ఈసీజీ, ఎకో, ట్రెడ్‌మిల్ పరీక్షలు చేయించుకోవాలి. అయితే పరీక్షలతోనే బాధ్యత ముగియదు. శారీరకంగా చురుకుగా ఉండడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పప్పులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం అవసరం. చక్కెర పదార్థాలు, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గించాలి. పొగతాగడం, మద్యపానానికి దూరంగా ఉండాలి. తగినంత నిద్రపోవడంతోపాటు ఒత్తిడిని నియంత్రించుకోవాలి.మూడింటినీ కలిపి చూడాలి..మధుమేహం, ఫ్యాటీ లివర్, గుండె జబ్బులను వేర్వేరు సమస్యలుగా మాత్రమే చూడకూడదు. వీటి వెనుక ఒకే రకమైన జీవక్రియ లోపాలు ఉండే అవకాశం ఉంటుంది. ఈ సంబంధాన్ని ముందుగానే గుర్తిస్తే అవసరమైన చికిత్స ప్రారంభించి శరీరంలోని వివిధ అవయవాలను కాపాడుకోవచ్చు. ముఖ్యంగా భారత్‌లో వ్యాధుల వల్ల సమస్యలు వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందుగానే పరీక్షలు చేయించుకుని జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ఎంతో ముఖ్యం. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహాన్ని కేవలం రక్తంలో చక్కెర స్థాయిల సమస్యగా కాకుండా, మొత్తం శరీర ఆరోగ్యాన్ని సూచిస్తున్నారు.

ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను మళ్లీమళ్లీ వాడుతున్నారా.. వాటిపై
టాయిలెట్ కుండీల కంటే ఎక్కువ బ్యాక్టీరియా ఉంటుందట..!



డ్యూటీలకు వెళ్లే ఉద్యోగులు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, ఇతర పనులకు వెళ్లే వాళ్లు తమ వెంట వాటర్ బాటిల్స్‌లో నీళ్లు తీసుకెళ్తుంటారు. ఈ రోజు తీసుకెళ్లిన బాటిల్‌నే మరుసటి రోజు శుభ్రం చేసుకుని వాడుతుంటారు. అయితే ఇలా పునర్వినియోగించే మంచినీళ్ల బాటిళ్లపై మిలియన్ల కొద్ది బ్యాక్టీరియా ఉం టుందట. అది టాయిలెట్ కుండీలపై ఉండే బ్యాక్టీరియా కంటే 40 వేల రెట్లు అదనమట.అమెరికాకు చెందిన 'వాటర్ ఫిల్టర్ గురు.కామ్' వివిధ రకాల బాటిల్ మూతల నుంచి నమూనాలను సేకరించి, పరిశోధించింది. ఈ పరిశోధనల్లో మంచి నీళ్ల బాటిళ్లపై గ్రామ్-నెగెటివ్ రాడ్స్ బాసిల్లస్ వంటి రెండు రకాల బ్యాక్టీరియా ఉన్నట్లు గుర్తించారు. గ్రామ్ నెగెటివ్ బ్యాక్టీరియావల్ల కలిగే ఇన్ఫెక్షన్‌తో యాంటీ బయోటిక్స్ పనిచేయకుండా పోతాయని, బాసిల్లస్ రకానికి చెందిన బ్యాక్టీరియా జీర్ణాశయ సంబంధిత సమస్యలకు కారణమవుతుందని పరిశోధకులు తెలిపారు.

ఇక పునర్వినియోగ మంచినీళ్ల బాటిళ్ల శుభ్రతను పరిశోధకులు ఇతర వస్తువులు, పాత్రలతో పోల్చారు. కిచెన్ సింక్‌తో పోలిస్తే మంచినీళ్ల బాటిల్‌పై రెండు రెట్లు అదనంగా బ్యాక్టీరియా ఉందట. ఇక కంప్యూటర్ మౌస్‌తో పోలిస్తే నాలుగు రెట్లు అదనంగా బ్యాక్టీరియా కనిపించిందట. అయితే బాటిళ్లపై అధిక సంఖ్యలో బ్యాక్టీరియా వృద్ధి చెందినప్పటికీ వాటిలో అన్నీ ప్రమాదకర ఇన్‌ఫెక్షన్ కారకాలు కావని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ వైద్య నిపుణులు వెల్లడించారు.'వాటర్ బాటిళ్ల కారణంగా అనారోగ్యానికి గురైన కేసుల గురించి నేను ఎప్పుడూ వినలేదు. అలాగే ట్యాప్ వాటర్‌లో కూడా బ్యాక్టీరియా ఉత్పత్తి కాదు. కానీ మనిషి నోటిలో ఉండే బ్యాక్టీరి యాతోనే వాటర్ బాటిళ్లు కలుషితమయ్యే అవకాశం ఉంది' అని వారు తెలిపారు. అయితే మంచి నీళ్ల కోసం చెబుతున్నారు.

కొందరు పిల్లలు చిన్నతనం నుంచే గణితంలో నైపుణ్యం కలిగి ఉంటారు, కొందరు ఉండరు.. ఎందుకు..?

కొంతమంది పిల్లలకు గణితం నేర్చుకోవడం తోటి పిల్లలతో పోలిస్తే చాలా కష్టంగా ఉంటుంది. ఎంత సాధన చేసినా, ఉపాధ్యాయులు వివరించినా, ఇతర పిల్లలు సులభంగా పరిష్కరించే సమస్యలను వీరు పరిష్కరించలేకపోతుంటారు. దీనికి సంఖ్యలపై అవగాహన లేకపోవడమే కాకుండా, మెదడు ఆలోచించే విధానంలో తేడాలు కూడా కారణం అవుతాయని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధకుల తాజా అధ్యయనం వెల్లడించింది.ఈ పరిస్థితిని ఏమంటారు..?

గణిత సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం ఇబ్బందిపడే ఈ పరిస్థితిని అభివృద్ధి సంబంధిత డిస్కాల్కులియా అంటారు. జే న్యూరోసైన్స్ పరిశోధనా పత్రికలో ప్రచురితమైన ఈ అధ్యయనంలో 8 నుంచి 10 ఏళ్ల మధ్య వయసున్న 68 మంది పిల్లలను పరిశీలించారు. గణిత ప్రశ్నలకు సమాధానాలు కనుగొనేందుకు పిల్లలు ఎలాంటి పద్ధతులను ఉపయోగిస్తున్నారు,



అవసరమైనప్పుడు వాటిని మార్చుకోగలుగుతున్నారా అనే అంశాలను పరిశోధకులు విశ్లేషించారు.పిల్లలు ఎలా ప్రవర్తిస్తారు..కొంతమంది పిల్లలు సంఖ్యలను ఒక్కొక్కటిగా లెక్కించి సమాధానం కనుగొంటారు. మరికొందరు తెలిసిన గణిత సంబంధాలను ఉపయోగించి వేగంగా పరిష్కరిస్తారు. ప్రశ్న కష్టతరమైనప్పుడు సరైన పద్ధతిని ఎంచుకోవడం ముఖ్యం. అయితే డిస్కాల్కులియా ఉన్న పిల్లలు ఒక పద్ధతి నుంచి మరో పద్ధతికి మారడానికి ఎక్కువ సమయం తీసుకున్నారని పరిశోధకులు గుర్తించారు. ప్రశ్నల కఠినత మారినప్పుడు దానికి అనుగుణంగా స్పందించడంలోనూ ఇబ్బందిపడ్డారు. కాలక్రమేణా మెరుగైన పద్ధతులను ఎంచుకోవడంలో ఇతర పిల్లల మాదిరిగా పురోగతి చూపలేదని అధ్యయనం తెలిపింది.పిల్లల మెదడులోనే తేడాలు..పిల్లల మెదడు కార్యకలాపాలను పరిశీలించినప్పుడు కూడా ప్రత్యేకమైన తేడాలు కనిపించాయి. ఈ కార్యకలాపాల నమూనాల ఆధారంగా పిల్లలు ఎంత సమర్థవంతంగా లెక్కలు వేస్తారు, సమస్యను పరిష్కరించే పద్ధతులను ఎంత సులభంగా మార్చుకుంటారు అనే విషయాలను అంచనా వేయగలిగారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనలను మార్చుకునే సామర్థ్యం కూడా గణితాన్ని నేర్చుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ మానసిక సామర్థ్యాలను కార్యనిర్వాహక సామర్థ్యాలు అంటారు.అయితే డిస్కాల్కులియా ఉన్న పిల్లలందరిలోనూ ఒకే రకమైన సమస్య ఉండదని పరిశోధకులు స్పష్టం చేశారు.

రన్నింగ్‌తో కాళ్ల కండరాలు పెరుగుతాయా? కొవ్వు మాత్రమే తగ్గుతుందా?



రన్నింగ్‌తో కాళ్ల కండరాలు పెరుగుతాయా? కొవ్వు మాత్రమే తగ్గుతుందా?=బఅఅఅఅస్త్ర । ప్రతిరోజూ రన్నింగ్ చేయడం వల్ల కాళ్ల కండరాలు చురుగ్గా పనిచేస్తాయి. ముఖ్యంగా తొడలు, పిరుదులు, పిక్కల కండరాలకు వ్యాయామం లభిస్తుంది. అయితే రన్నింగ్ ఒక్కటే చేస్తే కండరాల పరిమాణం గణనీయంగా పెరగదు. రన్నింగ్ విధానం, వేగం, వ్యాయామ తీవ్రత, ఆహారం, విశ్రాంతిపై ఫలితాలు ఆధారపడి ఉంటాయి. కండరాల పరిమాణాన్ని పెంచుకోవాలంటే బరువులతో చేసే వ్యాయామాలు కూడా అవసరం.రన్నింగ్ చేస్తే ఏం జరుగుతుంది..?బరువు తగ్గడం, క్యాలరీలు ఖర్చు చేయడం, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం కోసం చాలామంది ప్రతిరోజూ రన్నింగ్ చేస్తుంటారు. అయితే రన్నింగ్ సమయంలో క్వాడ్రిసెప్స్ (తొడ ముందు భాగం), హ్యామ్‌స్ట్రింగ్స్ (తొడ వెనుక భాగం), గ్లూట్స్ (పిరుదుల కండరాలు), కాఫ్ మజిల్స్ (పిక్కల కండరాలు) చురుగ్గా పనిచేస్తాయి. ముఖ్యంగా కొత్తగా రన్నింగ్ ప్రారంభించినవారిలో కొంత కండరాల అభివృద్ధి కనిపిస్తుంది. సాధారణ జాగింగ్‌తో కండరాల ఓర్పు పెరుగుతుంది. గతంలో కొద్దిదూరం పరిగెత్తడానికే అలసిపోయేవారు, క్రమంగా ఎక్కువ దూరం పరిగెత్తగలుగుతారు. అయితే కండరాల పరిమాణం గణనీయంగా పెరగాలంటే స్ప్రింట్స్, స్క్వాట్ స్ప్రింట్స్, కాఫ్ రైజెస్, హ్యామ్‌స్ట్రింగ్ కర్ల్స్ వంటి బలవర్ధక వ్యాయామాలు అవసరం. 2022లో 43 అధ్యయనాలపై నిర్వహించిన సమీక్ష ప్రకారం, ఏరోబిక్ వ్యాయామంతోపాటు రెసిస్టెన్స్ ట్రైనింగ్ చేయడం వల్ల కండరాల పరిమాణం, గరిష్ఠ బలంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వెల్లడైంది.స్ప్రింటింగ్ ఎంతో మేలు..సాధారణంగా లాంగ్ డిస్టెన్స్ రన్నింగ్‌తో పోలిస్తే స్ప్రింటింగ్ (అతి వేగంగా పరిగెత్తడం) కండరాలపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. స్ప్రింటింగ్ సమయంలో గ్లూట్స్, హ్యామ్‌స్ట్రింగ్స్, కాఫ్ మజిల్స్ అధిక శక్తితో పనిచేస్తాయి. అందువల్ల కండరాల అభివృద్ధికి కొంత ఎక్కువ ప్రేరణ లభిస్తుంది. మరోవైపు ఎక్కువ దూరం పరిగెత్తడం వల్ల కండరాల ఓర్పు, గుండె సామర్థ్యం మెరుగుపడతాయి. స్ప్రింటర్లు సాధారణంగా లాంగ్ డిస్టెన్స్ రన్నర్లతో పోలిస్తే ఎక్కువ కండరాలతో కనిపించడానికి ఇదొక కారణం. అయితే జన్యుపరమైన లక్షణాలు, బరువులతో చేసే వ్యాయామాలు, పోషకాహారం కూడా దీనిపై ప్రభావం చూపుతాయి. రన్నింగ్ వల్ల శరీరంలో క్యాలరీల ఖర్చు పెరిగి కొవ్వు తగ్గడానికి సహాయపడుతుంది. సరైన ఆహార నియమాలు పాటిస్తే తొడలు, కాళ్ల చుట్టూ ఉన్న కొవ్వు కూడా తగ్గుతుంది. అయితే శరీరంలోని ఒక నిర్దిష్ట భాగంలో మాత్రమే కొవ్వును తగ్గించడం సాధ్యం కాదు. కొవ్వు తగ్గినప్పుడు ఇప్పటికే ఉన్న కండరాలు మరింత స్పష్టంగా కనిపించి కాళ్లు సన్నగా, దృఢంగా కనిపిస్తాయి.ఏయే కండరాలు పనిచేస్తాయి..రన్నింగ్ సమయంలో గ్యాస్ట్రోక్నీమియస్, సోలియస్ అనే పిక్కలలోని రెండు ప్రధాన కండరాలు పనిచేస్తాయి. ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో పరిగెత్తడం, ఎత్తుకు పరుగెత్తడం, స్ప్రింటింగ్ చేయడం వల్ల వీటిపై ఒత్తిడి పెరుగుతుంది. అయినప్పటికీ పిక్కల కండరాలు ఎంత పెరుగుతాయనేది వ్యాయామ తీవ్రత, క్రమంగా పెంచే బరువు, జన్యుపరమైన లక్షణాలు, విశ్రాంతిపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు అతిగా రన్నింగ్ చేయడం, తగినంత క్యాలరీలు, ప్రోటీన్ తీసుకోకపోవడం వల్ల కండరాల అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. కండరాలను కాపాడుకోవడానికి తగినంత ఆహారం, ప్రోటీన్, నిద్ర, విశ్రాంతి అవసరం. 2024లో 23 మంది పురుష కాలేజీ స్ప్రింటర్లపై ఎంఆర్ఐ ద్వారా ఏడాది పాటు నిర్వహించిన అధ్యయనంలో హ్యామ్‌స్ట్రింగ్స్ సహా కొన్ని కండరాలు పెరిగినట్లు గుర్తించారు. అయితే వారు వెయిట్ ట్రైనింగ్, జంప్ ట్రైనింగ్ కూడా చేయడంతో కండరాల పెరుగుదలలో స్ప్రింటింగ్ పాత్రను మాత్రమే ప్రత్యేకంగా నిర్ధారించలేకపోయారు.కాబట్టి కాళ్ల బలంగా, కండరాలతో దృఢంగా ఉండాలనుకునేవారు వారానికి రెండు నుంచి మూడు రోజులు స్ప్రింట్స్, రొమేనియన్ డెడ్‌లిఫ్ట్స్, లంజెస్, లెగ్ ప్రెస్, కాఫ్ రైజెస్, హిప్ థ్రస్ట్స్ వంటి వ్యాయామాలు చేస్తూ, మితమైన స్థాయిలో రన్నింగ్‌ను కొనసాగించడం మంచిది. సరైన పోషకాహారం, ప్రోటీన్, నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలి.

బ్బే.. థూ.. అంటూ చీకొట్టకండి.. రోజూ పళ్లు తోమకముందే నీళ్లు తాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుందట..!



దాదాపుగా అందరూ ఉదయం లేవగానే వాష్‌రూమ్ కు వెళ్లి, బ్రష్ చేసుకున్న తర్వాతనే ఏదైనా తాగడం గానీ, తినడంగానీ చేస్తారు. అప్పటి వరకు పచ్చి మంచినీళ్లు కూడా ముట్టరు. నోరును శుద్ధి చేసుకోకుండా ఏదైనా తింటే ఆరోగ్యం దెబ్బతింటుందని భయపడుతుంటారు. కానీ ఆరోగ్య నిపుణులు మాత్రం బ్రష్ చేయకముందే మంచినీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు. రోజూ పళ్లు తోమకుండానే ఒక గ్లాసు నీళ్లు తాగితే ఆరోగ్యపరంగా చాలా లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి ఆ లాభాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..ఉదయం లేవగానే బ్రష్ కూడా చేయకుండా నీళ్లు తాగడం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనం బరువు తగ్గడం. కాబట్టి ఊబకాయం ఉన్న వాళ్లు రోజూ లేవగానే పళ్లు తోమకముందే ఒక గ్లాస్ నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి.పళ్లు తోమకముందే నీళ్లు తాగడంవల్ల శరీరంలో జీవక్రియ రేటు పెరుగుతుంది. ఇది శరీరంలోని కేలరీలను బర్న్ చేయడంలో సాయపడుతుంది. అందుకే ఒంట్లో కొవ్వు పేరుకోకుండా ఉంటుంది.బ్రష్ చేయకముందే నీళ్లు తాగడం వల్ల ఆకలి అదుపులో ఉంటుంది. పళ్లు తోమగానే ఏదో ఒకటి తీసుకోవాలనేంత ఆకలి ఉండదు. దాంతో తక్కువగా తింటారు. ఇది కూడా ఊబకాయం బారినపడకుండా చూస్తుంది.ఈ రోజుల్లో చాలామంది హై బీపీ, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడంవల్ల సమస్యలు కూడా నియంత్రణలో ఉంటాయి.అంతేగాక బ్రష్ చేయకముందే బలపడుతుంది.

చికెన్ + మటన్ ఫ్రెష్‌గా ఉన్నాయా లేదా గుర్తించడం ఎలా?
ఫ్రెష్ చికెన్, మటన్‌ను గుర్తించే 5 సింపుల్ టిప్స్!

మార్కెట్‌కు వెళ్లి చికెన్, మటన్ కొనేటప్పుడు ఏది తాజాగా ఉందో గుర్తించడం చాలామందికి పెద్ద సవాలే! కొందరు మాంసం రంగు చూసి కొంటే... మరికొందరు అమ్మేవారిని అడిగి తీసుకుంటారు. కానీ తాజాగా ఉందని కనిపించినంత మాత్రాన అది తినడానికి సేఫ్ అని చెప్పలేం. కొన్ని సందర్భాల్లో మాంసం పాడైనా పైకి సాధారణంగానే కనిపించవచ్చు. ఇలాంటి మాంసం తింటే ఆహార సంబంధిత అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే మాంసం కొనేప్పుడు.. ముఖ్యమైన విషయాలు గమనించాలి. అవేంటో తెలుసుకోవాంటే.. ఈ స్టోరీ చూసేయండి.. నాన్‌వెజ్ లవర్స్‌కు వీక్ ఎండ్ వచ్చినా, స్పెషల్ అకేషన్స్‌లో కిచెన్, మటన్ కచ్చితంగా ఉండాల్సిందే. నోరూరించే చికెన్ బిర్యానీ, మటన్ కర్రీ వండుకుని ఆస్వాదించడం చాలామందికి అలవాటు. చికెన్, మటన్ కొనేటప్పుడు రంగు బాగుందా, క్వాంటిటీ సరిపోయింది కదా అని చికెన్, మటన్ కొనుక్కొని తెచ్చేసుకుంటారు. అయితే మార్కెట్ నుంచి తెచ్చిన మాంసం తాజాదేనా, లేక ఫ్రిజ్‌లో పెట్టి పాతబడినదా అని చెక్ చేయరు. మీట్ కొనెప్పుడు.. దాని ఫ్రెష్‌నెస్ కచ్చితంగా తెలుసుకోవాలి.

చికెన్ కొనేటప్పుడు ముందుగా దాని రంగును పరిశీలించాలి. తాజాగా



ఉన్న చికెన్ సాధారణంగా లేత గులాబీ, తెలుపు రంగులో ఉంటుంది. దానిపై పసుపు, ఆకుపచ్చ, బూడిద రంగు మచ్చలు కనిపిస్తే జాగ్రత్తపడాలి. మటన్ విషయానికి వస్తే తాజాగా ఉన్నది సాధారణంగా ఎరుపు, గులాబీ కలిసిన ఎరుపు రంగులో ఉంటుంది. మాంసం రంగు బాగా మారిపోయి, అసహజంగా కనిపిస్తే కొనకపోవడమే మంచిది.

మండల సమ్మయ్య గృహప్రవేశ వేడుకకు హాజరైన విష్ణువర్ధన్ రెడ్డి



ఇందిరమ్మ కాలనీ: ఇందిరమ్మ కాలనీలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మండల సమ్మయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై మండల సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా 49వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగపురి కరుణ్‌తో పాటు కాలనీ నాయకులు సంపెట సుధాకర్,కొండ్ర శంకర్,బోడ రాము,బద్రయ్య మరియు స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన గృహప్రవేశం సందర్భంగా మండల సమ్మయ్యకు అభినందనలు తెలియజేశారు.

ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా కాట్రపల్లిలో జెండా ఆవిష్కరణ



కాట్రపల్లి, నవంబర్ 21 : ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో శనివారం మత్స్యకారుల ఐక్యతను చాటుతూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కుల పెద్దలు గడ్డం భద్రయ్య, ఎదురబోయిన యాకయ్య సంయుక్తంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మత్స్యకారులు తరతరాలుగా చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నప్పటికీ, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి కనిపించడం లేదని పేర్కొన్నారు.

ముదిరాజ్ కులం పేరుతో రాజకీయంగా ఎదిగిన నాయకులు సామాన్య కులస్తుల సంక్షేమం, అభివృద్ధికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చెరువులు, కుంటల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని కోరారు. అదేవిధంగా మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మత్స్యకారులందరూ ఐక్యంగా ఉంటూ తమ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గడ్డం ఉప్పలయ్య, దెబ్బటి సూరయ్య, ఎదురబోయిన సునీల్, గడ్డం బాలకృష్ణ, గడ్డం నరసయ్య, చెలుకలపల్లి మల్లేష్, కాట సాంబయ్య, మల్లం ఉప్పలయ్య, మల్లం ఐలయ్య, ఎదురబోయిన మహేష్, యాటగాని రాము తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో కుడుతాల రమేష్‌కు అవార్డు



హైదరాబాద్, నవంబర్ 21 : రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో తెలంగాణకు చెందిన ఫోటోగ్రాఫర్ కుడుతాల రమేష్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ర్వహి ంచిన రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ఆయనకు కన్సొలేషన్ అవార్డు లభించింది.ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ జాతీయ నాయకులు దేవులపల్లి అమర్ చేతుల మీదుగా కుడుతాల రమేష్ అవార్డును అందుక ున్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లో అవార్డు అందుకో వడంతో ఫోటోగ్రాఫర్ కుడుతాల రమేష్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.

గిరిజనుల సంక్షేమం, పోడు భూముల సమస్యలపై ఎస్టీ సంక్షేమ కమిటీ సమీక్ష






హైదరాబాద్, నవంబర్ 21 : తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, పోడు భూముల సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పదోన్నతుల్లో ఎస్టీ రిజర్వేషన్ల అమలు తీరుపై శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ సమగ్రంగా సమీక్షించింది.పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం తెలం గాణ శాసనసభ భవనంలోని మీటింగ్ హాల్ నంబర్--1లో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ, రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి శాఖలకు సంబంధించిన పలు అంశాలపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో చర్చించారు.ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పదోన్నతుల్లో గిరిజనులకు అమలవుతున్న 10 శాతం రిజర్వేషన్లు, రోస్టర్ విధానం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ నిబంధనల అమలు తీరును శాఖల వారీగా సమీక్షించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూముల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అటవీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయంపై చర్చించారు. గిరిజనుల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాజ్యాంగబద్ధమైన హక్కులు వారికి అందేలా సంబంధిత శాఖల పనితీరును పరిశీలించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు నేనావత్ బాలు నాయక్, డాక్టర్ మురళీ నాయక్ భూక్యా, డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీలు పింగళి శ్రీపాల్ రెడ్డి, కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.అలాగే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి బి.ఎం. సంతోష్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ లోకేష్ కుమార్, అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ శర్వానన్, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సునీత భగవత్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

తెలంగాణ శాసనసభ కార్యదర్శి రెండ్ల తిరుపతి, డిప్యూటీ సెక్రటరీ, ఇతర శాసనసభ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. గిరిజనుల సంక్షేమం, రిజర్వేషన్ల అమలు, పోడు భూముల సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల అధికారులతో కమిటీ సమగ్రంగా చర్చించింది.

అబ్బే.. థూ.. అంటూ చీకొట్టకండి.. రోజూ పళ్లు తోమకముందే నీళ్లు తాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుందట..!

దాదాపుగా అందరూ ఉదయం లేవగానే వాష్‌రూమ్ కు వెళ్లి, బ్రష్ చేసుకున్న తర్వాతనే ఏదైనా తాగడం గానీ, తినడంగానీ చేస్తారు. అప్పటి వరకు పచ్చి మంచినీళ్లు కూడా ముట్టరు. నోరును శుద్ధి చేసుకోకుండా ఏదైనా తింటే ఆరోగ్యం దెబ్బతింటుందని భయపడుతుంటారు. కానీ ఆరోగ్య నిపుణులు మాత్రం బ్రష్ చేయకముందే మంచినీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు. రోజూ పళ్లు తోమకుండానే ఒక గ్లాసు నీళ్లు తాగితే ఆరోగ్యపరంగా చాలా లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి ఆ లాభాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..లాభాలు..?ఉదయం లేవగానే బ్రష్ కూడా చేయకుండా నీళ్లు తాగడం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనం బరువు తగ్గడం. కాబట్టి ఊబకాయం ఉన్న వాళ్లు రోజూ లేవగానే పళ్లు తోమకముందే ఒక గ్లాస్ నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి.పళ్లు తోమకముందే నీళ్లు తాగడంవల్ల శరీరంలో జీవక్రియ రేటు పెరుగుతుంది. ఇది శరీరంలోని కేలరీలను బర్న్ చేయడంలో సాయపడుతుంది. అందుకే ఒంట్లో కొవ్వు పేరుకోకుండా ఉంటుంది.బ్రష్ చేయకముందే నీళ్లు తాగడం వల్ల ఆకలి అదుపులో ఉంటుంది. పళ్లు తోమగానే ఏదో ఒకటి తీసుకోవాలనేంత ఆకలి ఉండదు. దాంతో తక్కువగా తింటారు. ఇది కూడా ఊబకాయం బారినపడకుండా చూస్తుంది.ఈ రోజుల్లో చాలామంది హై బీపీ, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడంవల్ల సమస్యలు కూడా నియంత్రణలో ఉంటాయి.అంతేగాక బ్రష్ చేయకముందే నీళ్లు తాగడంవల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. దాంతో ఎసిడిటీ, మలబద్ధకం, గ్యాస్ సమస్యలు తొలగిపోతాయి. ఉదర సంబంధ ఇబ్బందులు కూడా సమసిపోతాయి.రోజూ పళ్లు తోమకముందే నీళ్లు తాగడంవల్ల మెరుగుపడుతుంది.



విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి సారించాలి.. పక్కదారి పట్టొద్దు: ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- విద్యతోనే పేదరికాన్ని అధిగమించి ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు
- కళాశాల అభివృద్ధికి పీఎం ఉషా నిధుల మంజూరుకు కృషి చేస్తా



హనుమకొండ, నవంబర్ 21 : విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకొని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు. విద్య ద్వారానే పేదరికాన్ని అధిగమించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యపై పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా మారుతుందని పేర్కొన్నారు.హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన 'జిజ్ఞాస 2025-26' రాష్ట్రస్థాయి బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని, ప్రతిభ ఎవరి సొత్తు కాదని, నిరంతర కృషి, పట్టుదలతో ప్రతి ఒక్కరూ విజయం సాధించవచ్చని అన్నారు. డ్రగ్స్, సోషల్ మీడియా వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని సూచించారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సమస్యలు ఎదురైనప్పుడు వైద్యుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థినులు ఆర్థిక స్వావలంబన సాధించి కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కాకతీయ విశ్వవిద్యాలయం, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహా ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో కాకతీయ విశ్వవిద్యాలయానికి రూసా, పీఎం ఉషా నిధుల మంజూరు అంశాన్ని ప్రస్తావిస్తున్నానని చెప్పారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు, అంచనాలను సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనూ పీఎం ఉషా నిధులు అందేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ కళాశాలల్లో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న విద్యార్థులు సమాజానికి తిరిగి సేవ చేయాలని, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు తమ అనుభవాలతో వారికి మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఎమ్మెల్యేతో కలిసి తాను కూడా హాజరవుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రొఫెసర్ చంద్రమౌళి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, జిజ్ఞాస కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

- అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా రక్షణ అందించడమే ప్రభుత్వ సంకల్పం
- పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, నవంబర్ 21: ఆపద సమయంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.

నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట మండలం రామారం గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా ఇతర పరిస్థితులు ఎదురైనప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ఉద్దేశమని వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ, పట్టణ వార్డులో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి అర్హులైన కుటుంబాల నుంచి ఒక సంపాదించే వ్యక్తి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని, నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. దరఖాస్తుదారుల ఆధార్, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ వివరాలను పరిశీలించి నమోదు చేయాలని, నామినీ వివరాలను తప్పనిసరిగా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు నమోదు ప్రక్రియలో ప్రత్యేక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి కుటుంబం నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీవో కల్పన, జడ్పీ సీఈవో వసంత, ఆర్డీవో ఉమారాణి, ఎంపీడీవో శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న
కాంగ్రెస్ ప్రభుత్వం

- హుజురాబాద్ నియోజకవర్గంలో 1,029 పెన్షన్లకు కోత
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణ



హైదరాబాద్, కొత్త పెన్షన్లు మం జూరు చేస్తున్నామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా, ఉన్న పెన్షన్లలో కోతలు విధిస్తోందని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం 5,250 పెన్షన్లను తొలగించగా, 4,221 మాత్రమే మంజూర య్యాయని, దీంతో 1,029 పెన్షన్లకు కోత పడిందని తెలిపారు. మండలాల వారీగా హుజురాబాద్‌లో 91, జమ్మికుంట రూరల్‌లో 91, కమలాపూర్‌లో 471, వీణవంకలో 183, ఇల్లంతకుంటలో 298 పెన్షన్లు తగ్గాయని వివరించారు. జమ్మికుంట పట్టణంలో 5, హుజురాబాద్ పట్టణంలో 100 పెన్షన్లు పెరిగాయని పేర్కొన్నారు.
తన వద్ద పెన్షన్ల తొలగింపునకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని, తన లెక్కలు తప్పని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. తన లెక్కలు నిజమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ 45 లక్షల మందికి పెన్షన్లు అందించి పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు భరోసా కల్పించే పెన్షన్లను తొలగించడం అన్యాయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మత్స్యకారుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా

- ఎమ్మెల్యే



ఆదిలాబాద్, ప్రతినిధి:ప్రపంచ మత్స్య దినోత్స వాన్ని ఆదిలాబాద్‌లోని గంగపుత్ర సంఘు భవన ంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని గంగాదేవి, భీష్ముడి చిత్రపటాలకు పూజలు చేశారు. మత్స్య కారుల సమస్యలను రాబోయే శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హామీ ఇచ్చారు. మత్స్యకార కుటుంబాల జీవనోపాధి కోసం ఖానాపూర్ చెరువులోని గొర్రపు దెక్కను తొలగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మృత్యకార సంఘం జిల్లా అధ్యక్షులు వెల్లుల భోజన్న ప్రధాన కార్యదర్శి మేకల అశోక్ పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు

- సుదర్శన్ రెడ్డి



ఆదిలాబాద్, ప్రతినిధి:అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదిలాబాద్ లో నిర్వహించిన చేయూత పెన్షన్ పథకం ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలు ఆయన అందజేశారు. అంతకుముందు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కర పత్రాలను ఆవిష్కరించారు.
ఎమ్మెల్యే పాయల్ శంకర్, కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



- చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో 120 మంది విద్యార్థుల భాగస్వామ్యం

హసన్‌పర్తి, :మండలంలోని టీజీఆర్ ఎస్ (బాలికల) పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఐటీ వరంగల్ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రామరాజు, మండల విద్యాధికారి ఏ. శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామరాజు మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాల్లో జరిగే మార్పులను గమనిస్తూ,వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను తెలుసుకోవాలని సూచించారు.మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడు

ఆదివాసీల హక్కుల పరిరక్షణకు
డిసెంబర్ 9న భారీ బహిరంగ సభ



- మానుకోట సభను విజయవంతం చేయాలని నాయకుల పిలుపు

ఆదిలాబాద్, :ఆదివాసీల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను లంబాడాలు కొల్లగొడుతు న్నారని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేశ్, కొలం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొడప సోనేరావు ఆరోపించారు. ఆదివాసీ తొ మ్మిది తెగల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న మానుకోటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

పదేళ్లుగా సదరం సర్టిఫికెట్ కోసం నిరీక్షణ

- అర్హత ఉన్నా పింఛన్ అందడం లేదు
- న్యాయం చేయండి
- బాధితుడు యాదగిరి ఆవేదన



హుజురాబాద్, ప్రమాదంలో తీవ్రం గా గాయపడి వికలాంగుడిగా మారిన తనకు పింఛన్ పొందేందుకు అవసరమైన సదరం సర్టిఫికెట్ పదేళ్లుగా మంజూరు కావడం లేదని హుజురాబాద్ మండలం రాంపూర్ శివారులోని కొత్త దయానగర్ కాలనీకి చెందిన ముషం యాదగిరి (61) ఆవేదన వ్యక్తం చేశారు.
2014లో జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదగిరి కుడికాలు, తొంటి ఎముకలు విరిగిపోవడంతో వైద్యులు శస్త్రచికిత్స చేసి రాడ్లు అమర్చారు. అప్పటి నుంచి వికలాంగుడిగా జీవనం సాగిస్తున్నారు. 2015-16లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సదరం శిబిరానికి హాజరు కాగా, 60 శాతం వైకల్యం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారని, ఒరిజినల్ సర్టిఫికెట్ ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు అందలేదని తెలిపారు. కూలీ,మెకానిక్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించిన తనకు ప్రస్తుతం ఆరోగ్యం సహకరించడం లేదని, భార్య బీడీలు చుడుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తోందని వివరించారు. ఇద్దరు కుమార్తెలతో ఒకే గదిలో దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నామని కన్నీటిపర్యంతమయ్యారు.
పదేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని, జిల్లా కలెక్టర్, హుజురాబాద్ ఆర్డీవో, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి సదరం సర్టిఫికెట్ మంజూరు చేయడంతో పాటు అర్హత మేరకు పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

ఈ నెల 23న కరీంనగర్‌లో
బీజేపీ మహాపాదయాత్ర



- మహాపాదయాత్ర విజయవంతానికి హుజురాబాద్‌లో సన్నాహక సమావేశం


హుజురాబాద్,ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు ప్రజల్లో అపో హలు సృష్టిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయని బీజేపీ నాయకులు ఆరోపించారు.ఈ ప్రచారాన్ని తిప్పి కొడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ నెల 23న కరీంనగర్‌లో నిర్వహించనున్న మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా బీజేపీ హుజురాబాద్ పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో మహాపాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర సంస్థాగత సంయుక్త ప్రధాన కార్యదర్శి దశరథ్ జీ,మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని, ఎన్నికల ప్రక్రియపై అపోహలు తొలగించేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ నెల 23న జరిగే మహాపాదయాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పాల్గొననున్న నేపథ్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.
ఈ సమావేశంలో బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు తూర్పాటి రాజు,పారుపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు,మాజీ అధ్యక్షులు,జిల్లా, పట్టణ పదాధికారులు,వివిధ మోర్చాల ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, ఇన్‌చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విజ్ఞానం అందించేది గ్రంథాలయం

- పాఠశాలలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన డీఈవో



ఆదిలాబాద్, ఆదిలాబాద్‌లోని రణది వేనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పా టు చేసిన నూతన గ్రంథాలయాన్ని జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి శనివారం ప్రారంభిం చారు. అనంతరం పాఠశాలలోని మిద్దె తోటను సందర్శించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాల యాల ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం, పఠనాసక్తి పెరుగుతాయని, అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి లక్ష్మణ్, ఆరోగ్య పాఠశాల కన్వీనర్ అజయ్ పాల్గొన్నారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email:prajaabalamnews@gmail.com